**మంచిమాట**

తమ సమస్యలను నీతో పంచుకునే వారిని చిన్నచూపు చూడకు... నీకు చెప్పడం వారు అసమర్థులై కాదు, నీమీద నమ్మకంతో.

వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక




www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 39 | ఆదివారం, 21, జూన్ 2026, | పేజీలు - 08 | వెల : 3/-

## పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా
# తెలంగాణ

- ఆరోగ్యమే అభివృద్ధికి అసలైన సూచిక
- పేదలకు అండగా నిలవడమే నిజమైన వైద్యం
- వైద్యం సామాన్యుడికి అందుబాటులో ఉండాలి
- వ్యాధి చికిత్స కంటే నివారణెళి మిన్న
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,జూన్ 20 :** ప్రజల ఆరోగ్యమే అత్యున్నతమైన అభివృద్ధికి అసలైన నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇండియా హెల్త్ సమిట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైద్య రంగ నిపుణులు, ప్రముఖ వైద్యులు, హాస్పిటల్స్, ఫార్మా, బయోటెక్నాలజీ, డిజిటల్ హెల్త్ రంగానికి చెందిన ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆరోగ్యం అనేది కేవలం ఒక ప్రభుత్వానికి సంబంధించిన అంశం కాదన్నారు. ప్రతి ఒక్కరి ప్రాథమిక అవసరమని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా కుప్పకూలిపోతుందని, వారి జీవితాంతం దాచుకున్న పొదుపు మొత్తం ఒక్క క్షణంలో కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాడు ఎటువంటి భయం లేకుండా ఆసుపత్రిలో అడుగుపెట్టేలా తక్కువ ధరకు వైద్యం అందుబాటులో ఉండాలన్నారు. దేశం ఆర్థికంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలోనే తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఎయిమ్స్ వంటి ఉన్నతమైన వైద్య విద్యాసంస్థలను స్థాపించి మిగతా2లో...



## మెట్రో కోసం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలుద్దాం

- 22,23 తేదీల్లో ఢిల్లీలోనే ఉంటానన్న సిఎం
- వెంటనే కలసి సమస్య పరిష్కారానికి కృషి చేద్దాం
- కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ రాసిన సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్ 20 :** హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ పొడిగింపు అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో బహిరంగ లేఖ రాశారు. మెట్రో పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## ఒడిషాలో 47వేల కోట్లతో
# అభివృద్ధి పనులు

- రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మోడీ ప్రకటన
- రాష్ట్రపతి ద్రౌపది ముర్మతో కలసి ప్రారంభించిన ప్రధాని
- ముర్మ స్వగ్రామం పహాడ్‌పూర్‌ను సందర్శించిన మోడీ
- అభివృద్ధి చేసి సోలార్ విలేజ్‌గా మారుస్తామని ప్రకటన



**భువనేశ్వర్,జూన్ 20 :** ఒడిషా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో జరిగిన 'వికాస్ రా ధారా, ఒడిశా సారా' బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సర్వతోముఖాభివృద్ధి కోసం దాదాపు రూ.47,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్రపతి మిగతా2లో...

## శాంతి ఒప్పందం వేళ
# మళ్లీ పీటముడి

- హర్మూజ్ మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన



2లో

# బాల్య వివాహాలు లేని తెలంగాణ కోసం కృషి

- బాలలహక్కుల పరిరక్షణ కమిటీ కృషి చేయాలి
- సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క సూచన



**హైదరాబాద్,జూన్ 20 :** తెలంగాణను బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మంత్రి సీతక్క సూచించారు. అలాగే పిల్లల రక్షణ చర్యలను మరింత బలోపేతం చేయడం, పిల్లలపై జరుగుతున్న దుర్వినియోగం మరియు పోక్సో కేసులను తగ్గించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య మరియు సక్షమ్ అంగన్‌వాడీ కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయి మిగతా2లో...

## మూసీ నిర్వాసితులకు ముందు
# న్యాయం చేయండి


- ప్రభుత్వానికి బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్



**హైదరాబాద్,జూన్ 20 :** మూసీ పునరుద్ధరణకు భాజపా వ్యతిరేకం కాదని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. బాధితులకు న్యాయం చేశాక, ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఫణికుమార్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సందర్భంగా మిగతా2లో...

# పీఎం కిసాన్ డబ్బులు విడుదల

- రూ. 2,000 చొప్పున 18,880 కోట్లు జమ
- హుగ్లీ జిల్లాలో విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ



**కోల్‌కతా,జూన్ 20 :** పీఎం కిసాన్ డబ్బులు విడుదలయ్యాయి. ప్రధాని 23వ విడత నిధులను విడుదల చేశారు. ఈ విడత ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 9.44 కోట్ల మందికి పైగా అర్హులైన రైతు కుటుంబాల ఖాతాల్లోకి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 18,880 కోట్లు నేరుగా జమయ్యాయి. రైతులకు పెట్టుబడి మిగతా2లో...

## రైతు బంధు ప్రభుత్వం పోయి రాబందు
# ప్రభుత్వం వచ్చింది : కేటీఆర్



**బోథ్,జూన్ 20 :** రాష్ట్ర ప్రభుత్వం పంటలు రైతుల నుంచి కోటాకు మించి కొనుగోలు చేయబోమన్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పండిన ప్రతి గింజ కూడా కొన్నదని.. పంటలు కొనబోమని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న మిగతా2లో...

## ఆత్మవిశ్వాసంతో పరీక్షకు
# హాజరు కండి

- ఎలాంటి ఒత్తిడికి గురికావదదన్న సిఎం రేవంత్
- నీట్ పరీక్ష సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు



2లో

# ఉచిత విద్య, వైద్యమే టీఆర్ఎస్ లక్ష్యం: కవిత


- కాంగ్రెస్ పార్టీ హామీలు నెరవేర్చే వరకు విశ్రమించేది లేదు
- టీఆర్ఎస్ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత



**పరకాల,జూన్ 20 :** ఉచిత విద్య, వైద్యం ప్రజలందరికీ అందజేయడమే లక్ష్యంగా టీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని ఆ పార్టీ నాయకురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. శనివారం 'బాయి బాట' కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి వెళ్తూ మార్గమధ్యలో పరకాలలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు జరిగిన రోడ్డు షోలో పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్లో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి టిఆర్ఎస్ మిగతా2లో...

# ఖతార్ పాలకుల ఔదార్యం

- ట్రంప్‌కు 747 జంబో జెట్ గిఫ్ట్
- ఆవిష్కరించిన అమెరికా అధ్యక్షుడు




**వాషింగ్టన్,జూన్ 20 :** ఖతార్ పాలకులు తనకు గిఫ్ట్‌గా ఇచ్చిన 747 జంబో జెట్ విమానాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆవిష్కరించారు. ఇకనుంచి ట్రంప్ కొంతకాలం పాటు ఇందులోనే ప్రయాణాలు చేయనున్నారు. ఈ విమానాన్ని ఆయన 'ఎగిరే వైట్‌హౌస్'గా అభివర్ణించారు. జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో శుక్రవారం ఈ విమానం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇది ప్రపంచంలోనే అత్యంత విలాసవంతమైన విమానం అని ట్రంప్ పేర్కొన్నారు. ఇందులోని ఇంటీరియర్ డిజైన్, ఇంజిన్ల నాణ్యత అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఇది ఎయిర్‌ఫోర్స్ వన్ కంటే మిగతా2లో...

# ఒడిషాలో 47వేల కోట్లతో అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి)

ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం రోజే ఈ కార్యక్రమం జరగడం విశేషం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం సందర్భంగా ఆమె స్వగ్రామమైన పహాడ్‌పూర్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ గ్రామాన్ని వేగంగా అభివృద్ధి చేసి 'సోలార్ విలేజ్'గా మారుస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌరశక్తి అందుతుంది. ఒడిశాలోని ప్రసిద్ధ కోణార్క్ సూర్య దేవాలయానికి ఉన్న గుర్తింపు తరహాలోనే, పహాడ్‌పూర్ గ్రామం కూడా ప్రపంచపటంలో పునరుత్పాదక ఇంధన కేంద్రంగా సరికొత్త గుర్తింపును పొందుతుందని ప్రధాని పేర్కొన్నారు. ఒడిశాలోని సహజ వనరులను ఆర్థిక అవకాశాలుగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పారిశ్రామిక వృద్ధి జరుగుతోందని, అంతర్జాతీయ, దేశీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో 'ఉత్కర్ష్ ఒడిశా' ప్రచారం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు. కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా వారిని సాధికారత వైపు నడిపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. గిరిజన పిల్లలకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ స్కూళ్లను ప్రారంభించామని తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి పహాడ్‌పూర్ గ్రామంలోని 'సంతాలీ జాహిరా', 'హో జాహిరా' అనే పవిత్ర వనాలలో సంప్రదాయ పూజలు, ఆచారాలు నిర్వహించి దేశ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ప్రస్తుతం ఒడిశాలో పండుగ వాతావరణం నెలకొందని, గత వారమే 'గాన్ పర్వా' పండుగను ఘనంగా జరుపుకున్నారని, అలాగే జగన్నాథ రథయాత్ర, బరిపడ రథయాత్ర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల మధ్య 'ప్రజాస్వామ్యం, అభివృద్ధి' అనే పండుగ కూడా ఇక్కడ నడుస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షకు హాజరు కండి



**హైదరాబాద్,జూన్ 20** : నీట్ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పునర్నిర్వహిస్తున్న ఈ పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు, ఒత్తిళ్లకు గురికాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్ష రాయాలని ఆకాంక్షించారు. ఈ మేరకు సీఎం ఓ ప్రకటన విడుదల చేశారు. వైద్య విద్యలో ప్రవేశానికి ముఖ్యమైన ఈ పరీక్ష కోసం విద్యార్థులు ఎంతోకాలంగా కృషి చేశారని పేర్కొన్నారు. తమ శ్రమ, పట్టుదలపై నమ్మకం ఉంచి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నీట్ పరీక్షకు సంబంధించి తెలంగాణలో సుమారు 208 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 2.95 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన మనసుతో పరీక్ష రాయాలని సూచించారు. విద్యార్థులందరూ తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

# పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

దేశానికి ఒక దిశను చూపించారన్నారు. పేద దేశంలో వైద్యం అనేది విలాసంగా మారకూడదనే ఉద్దేశంతో ఆనాడు పునాది వేశారన్నారు. అదేవిధంగా 1975లో ఇందిరా గాంధీ గారు తీసుకొచ్చిన సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకాన్ని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ హయాంలో తీసుకొచ్చిన యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ద్వారా దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ ప్రక్రియను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలో వచ్చిన జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, ఆశా వర్కర్ల వ్యవస్థ గ్రామీణ ఆరోగ్య ముఖచిత్రాన్ని మార్చివేసిందని గుర్తుచేశారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన 'ఆరోగ్యశ్రీ' పథకం పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఇచ్చిందన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ చావుకు దగ్గర కాకూడదని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతానికి నిదర్శనమని అన్నారు. రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సాయం అందిస్తూ, గుండె, కిడ్నీ వంటి ఖరీదైన జబ్బులకు సైతం పేదవాడు ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా ఈ పథకం అండగా నిలిచిందన్నారు. వైద్య రంగంలో వస్తున్న టెక్నాలజీ, టెలిమెడిసిన్, సరికొత్త పరికరాలు కేవలం కార్పొరేట్ వర్గాలకే పరిమితం కాకుండా అట్టడుగు వర్గాలకు సైతం అందాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. నాయకత్వం అనేది ఒక సర్టిఫికేట్ కాదు, అదొక బాధ్యత అని వ్యాఖ్యానిస్తూ, సైన్స్ అనేది సామాన్యుడికి, టెక్నాలజీ అనేది పేదవాడికి సేవ చేయాలన్నారు. ప్రస్తుత వైద్య విధానం వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించే 'ఇల్‌నెస్ కేర్' గా మాత్రమే ఉండిపోకూడదన్నారు. వ్యాధి రాకుండా ముందే నివారించే 'వెల్‌నెస్ కేర్' గా మారాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఐసీయూల కంటే వ్యాధి నివారణెళి అత్యంత చౌకైన మార్గమని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ నేడు దేశంలోనే పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా అవతరించిందని భట్టి విక్రమార్క ప్రకటించారు. రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రుల బలోపేతం, వైద్య విద్యాసంస్థల విస్తరణ, నర్సింగ్ మరియు పారామెడికల్ రంగాలను ప్రోత్సహించడం ద్వారా వైద్య రంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. వైద్య రంగంలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం అనేది కేవలం వ్యాపార లాభాల కోసం కాకుండా, ప్రభుత్వ ఆశయాలకు ప్రైవేట్ రంగానికి ఉన్న నైపుణ్యాలను జోడించి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికే ఉపయోగపడాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో వైద్య రంగానికి అవసరమైన మానవ వనరులను, నైపుణ్యాలను అందించడానికి తెలంగాణ పూర్తిగా సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. హైదరాబాద్‌లో ఉన్న బలమైన ఫార్మాస్యూటికల్ బేస్, మెడికల్ డివైజెస్ పార్క్, ఐటీ టాలెంట్ మరియు ప్రభుత్వ అండదండల వల్ల తెలంగాణ ప్రపంచంలోనే మెడికల్ ఎక్సలెన్స్ ఇకోసిస్టమ్‌కు కేంద్రంగా మారిందన్నారు. ఇక్కడి నుంచే భారతదేశానికి, ప్రపంచానికి ఉపయోగపడే సరికొత్త హెల్త్ కేర్ ప్రోటోకాల్స్, డయాగ్నోస్టిక్స్ మరియు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

# రైతు బంధు ప్రభుత్వం పోయి రాబందు ప్రభుత్వం వచ్చింది : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయం వెనక్కి తీసుకునే దాకా పోరాటం చేస్తామనన్నారు. 15 రోజుల కింద ప్రతి గింజ కొంటానన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చిండు. ఇక రైతన్నల పంటలు కొనబోమని క్యాబినెట్ సమావేశం పెట్టి మరి నిర్ణయం తీసుకున్నారు. ఇకపై కేంద్రం నిర్ణయించిన నెలకే కొంటాము కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు అదనంగా కొనబోదని చెప్పిందన్నారు. కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రతీ రైతన్న దగ్గరికి ప్రతి గ్రామానికి తీసుకుపోవాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.మంత్రులంతా ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం పెట్టుకొని రైతన్నలకు శాపం లాంటి ఒక నిర్ణయం తీసుకున్నారు. ఇకపైన తెలంగాణలో పంటలు కొనబోమని రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మొత్తం రైతాంగానికి శాపంగా మారబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై ప్రభుత్వం ఇక్కడి నుంచి గింజలు కొనదట, వడ్లు కొనదట. రైతులు పండించే జొన్నలు, శనగలు కూడా కొనదట. మోదీ ప్రభుత్వం ఎంత కొనమంటే అంతే కొంటారట. అంటే ఎకరానికి 40 క్వింటాళ్ల వడ్లు పండించినా, రేపు మోదీ ప్రభుత్వం కోటా 10 క్వింటాళ్లే అని చెబితే, అంతే కొనుగోలు చేస్తారట.**కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి..** మిగిలిన 30 క్వింటాళ్లు బయట అమ్ముకోవాల్సి వస్తుంది. నిన్న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇదే. నేను రైతులకు ఒకటే పిలుపు ఇస్తున్నాను.. అధికారులపై కాంగ్రెస్ నాయకుల కాళ్లు పట్టుకోవాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి. మీరు ప్రకటించిన బోనస్ ఎక్కడ పోయిందని అడగాలి. మీరు హామీ ఇచ్చిన కొనుగోలు కేంద్రాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించాలి.మీ ప్రభుత్వ అసమర్థత వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీయాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.రైతుల పంటలు కొనబోమన్న రేవంత్ రెడ్డిని మేము వదిలిపెట్టమని హెచ్చరించారు. 15 రోజుల క్రితం నువ్వే కదా 'చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం' అని చెప్పింది. ఈరోజు ఏమైంది..? 'మోదీ మెడలు వంచుతా, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తా' అని గొప్పలు చెప్పావు. ఇప్పుడు ఎందుకు వెనక్కి తగ్గుతున్నావు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు. ఆదిలాబాద్‌లో కూడా బీజేపీ ఎంపీ ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో, ఈ 16 మంది ఎంపీలకు కూడా అంతే బాధ్యత ఉంది. కేసీఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో కూడా మోదీ ప్రభుత్వం "మేము వడ్లు కొనము" అని చెప్పినప్పుడు, మొత్తం మంత్రివర్గంతో కలిసి మేమంతా ఢిల్లీకి వెళ్లామన్నారు. కేసీఆర్‌తోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరం ధర్నా చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, వడ్లు కొనుగోలు చేసేలా చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు.ఈరోజు ఉన్న 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు కూడా తమ బాధ్యతను గుర్తించాలి.



# పరేడ్ గ్రౌండ్ యోగాలో పాల్గొన్న ప్రముఖులు

**హైదరాబాద్,జూన్20**:అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో పెద్ద ఎత్తున యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు హాజరయ్యారు. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎంపీలు ఈటల రాజేందర్, లక్ష్మణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, సినీ నటులు నవీన్ పోలిశెట్టి, డింపుల్ హయాతి తదితరులు పాల్గొని యోగా సాధన చేశారు. ఏటా మాదిరిగానే యోగా కార్యక్రమం నిర్వహించినట్టు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నిత్యం యోగా చేయడం వల్ల రుగ్మతల బారిన పడకుండా ఉండొచ్చని తెలిపారు.

# పీఎం కిసాన్ డబ్బులు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం- కిసాన్నిధులు విడుదలయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేశారు. 23వ విడత కింద ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ అయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరింది. కేంద్రప్రభుత్వం 2019లో పీఎం-కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తంగా రూ.6వేలను రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. పీఎం కిసాన్ నిధులు పొందే వారి జాబితాలో మీ పేరుందో లేదో తెలుసుకోవచ్చు. ఇందుకోసం పీఎం కిసాన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లిఅందులో 'ఫార్మర్ కార్నర్' సెక్షన్‌లోకి వెళ్లాలి. అందులో లబ్దిదారుల లిస్ట్‌పై క్లిక్ చేస్తే రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామం ఎంచుకుంటే లబ్దిదారుల జాబితా కనిపిస్తుంది. అందులో

# శాంతి ఒప్పందం వేళ మళ్లీ పీటముడి

**టెహ్రాన్,జూన్ 20**:అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంతో పశ్చిమాసియాలో పరిస్థితులు కుదుటపడుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది.హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ నిరంతరం భీకర దాడులు చేస్తుండటాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన కారణంగా తాజాగా హర్మూజ్ మూసివేత నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇది తమ ప్రతిస్పందనలో మొదటి అడుగు అని, దురాక్రమణ ఇలాగే కొనసాగితే మరిన్ని చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఇరాన్ సంయుక్త సైనిక విభాగ కేంద్రమైన ఖతమ్-అల్ అన్బియా ప్రకటిం చినట్లు అక్కడి అధికారిక మీడియా పేర్కొంది.నౌకలు జలసంధి వైపు రావద్దని.. అలా వస్తే వాటి భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఎఖీఉఅ) స్పష్టం చేసింది. ఏదైనా ఒప్పందం అమలు దశలోకి వచ్చినప్పుడు మాత్రమే అన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొంది. ఇదే సమయంలో, మధ్యంతర ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరిపేందుకు స్విట్జర్లాండ్‌కు తమ బృందం వెళ్తున్నట్లు ఇరాన్ వెల్లడించింది. మరోవైపు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా త్వరలోనే స్విస్‌కు వెళ్లనున్నట్లు సమాచారం. సాంకేతిక అంశాలపై రెండు దేశాలు చర్చలు జరిపేందుకు శుక్రవారమే అక్కడకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ.. అది వాయిదా పడిన విషయం తెలిసిందే.

# ఖతార్ పాలకుల ఔదార్యం

(మొదటి పేజీ తరువాయి)

వేగంగా.. ఎక్కువ దూరం ప్రయాణిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఖతార్ పాలకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జులై 4న జరగనున్న అమెరికా 250వ స్వాతంత్య వేడుకల్లో నిర్వహించే విమానాల ప్రదర్శనల్లో ఈ విమానం కూడా పాల్గొనే అవకాశం ఉందని ట్రంప్ వెల్లడించారు. కాగా.. విమానం లోపల లెదర్ సీట్లు, గోల్డ్ షేడ్స్‌తో కూడిన లేత గోధుమ రంగు గోడలు ఉన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటివరకు 747- 200బి ఎయిర్‌ఫోర్స్ వన్ హోదాలో అమెరికా అధ్యక్షుడికి అధికారిక విమానంగా ఇది వ్యవహరించింది. జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్ నుంచి ట్రంప్ వరకు ప్రతి అధ్యక్షుడికి ఈ పాత విమానమే సేవలందించింది. అధునాతన విమానం కాకపోయినా సౌకర్యవంతంగా ఉండేదని అమెరికా ప్రోటోకాల్ చీఫ్ మోనికా క్రౌలీ తెలిపారు. ప్రస్తుతం దీని ప్రస్థానం ముగిసింది. యూఎస్ వైమానిక దళం ఆర్డర్ చేసిన రెండు కొత్త బోయింగ్-747 విమానాలు అందేవరకు.. ఖతార్ నుంచి గిఫ్ట్‌గా వచ్చిన ఈ విమానాన్నే ట్రంప్ ప్రయాణాలకు వినియోగించనున్నారు.

# మెట్రో కోసం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలుద్దాం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం సహకారం కావాలని అన్నారు. మెట్రో ఫేజ్-2, ఎల్ అండి టి ఫైనాన్సింగ్‌పై చర్చకు సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీకి సమయం కేటాయించాలని సీఎం రేవంత్ కోరారు. ఇద్దరం కలిసి రైల్వే మంత్రిని కలుద్దామని ప్రతిపాదించారు. సంబంధిత ఒప్పందాల పత్రాలతో సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తెలంగాణకు హైదరాబాద్ మెట్రో కీలక మౌలిక వసతి ప్రాజెక్టని ఈ సందర్భంగా లేఖలో సీఎం పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పెండింగ్ అంశాలకు త్వరితగతిన పరిష్కారం అవసరమని చెప్పుకొచ్చారు. కాగా, ఈనెల 16వ తేదీన కూడా హైదరాబాద్ మెట్రో రైలు అంశంపై కిషన్ రెడ్డికి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి ఏ మీటింగ్‌కైనా తాను సిద్ధమేనని రేవంత్ అన్నారు. రైల్వే మంత్రితో వీలైనంత త్వరగా సమావేశం ఏర్పాటు చేయించాలన్నారు. ఆ సమావేశానికి సంబంధించి కిషన్ రెడ్డి పిలుపు కోసం తాను ఎదురు చూస్తానని పేర్కొన్నారు. ఇందుకు ఆయనతో వ్యక్తిగత భేటీకీ సిద్ధమేనని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# మూసీ నిర్వాసితులకు ముందు న్యాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడారు. సింగరేణి స్కామ్ బయటపడుతుందనే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. వర్గపోరు కారణంగానే ప్రాంతీయ పార్టీలు చీలిపోతున్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని స్కూళ్లలోనే పుస్తకాలు, యూనిఫాంలు ఇచ్చారు. కనీస మౌలిక సదుపాయాలు లేని బడులు లెక్కలేనన్ని ఉన్నాయి.

ప్రభుత్వ పాఠశాలల దుస్థితి ఎలా ఉందో రేవంత్‌రెడ్డి చూడాలి. ప్రైవేటు పాఠశాలలు ఎందుకు పెరుగుతున్నాయి? కేంద్రీయ విద్యాలయాలకు ఉన్న ఆదర ణ ప్రభుత్వ బడులకు ఎందుకు లేదు? బ్జడెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు పెంచాలి. ఉస్మాని యా వర్సిటీకి రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తామన్నారు. కానీ.. వర్సిటీల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు. టీచర్లు, ప్రొఫెసర్లు హక్కుల గురించి మాట్లాడితే సస్పెండ్ చేస్తున్నారని ఆరోపించారు.

# బాల్య వివాహాలు లేని తెలంగాణ కోసం కృషి

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ అధ్యక్షురాలు సీతా దయాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలు మరియు పిల్లల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి మంత్రి వివరించారు. బాల్య వివాహాలు ఇంకా కొన్ని ప్రాంతాల్లో జరుగుతున్నందున వాటిని నివారించాలన్నారు. శాఖలోని ప్రతి అధికారి మరియు సిబ్బంది వాటి నివారణకు కృషి చేసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్ సమావేశంలో పాల్గొని, మహిళలు మరియు పిల్లల సంక్షేమానికి సంబంధించిన విధానాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు తమ అత్యుత్తమ సామర్థ్యంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకురాలు ఎన్. మోతి జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారులు , జిల్లా బాలల పరిరక్షణ అధికారులు, అలాగే తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ సభ్యులు మర్రిపల్లి చందన, బండి అపర్ణ గారు, కంచర్ల వందన గౌడ్ గారు, ప్రేమలత అగర్వాల్, గోగుల సరిత బుర్కా వచన్ కుమార్ పాల్గొన్నారు.

# ఉచిత విద్య, వైద్యమే టీఆర్ఎస్ లక్ష్యం: కవిత

(మొదటి పేజీ తరువాయి)

జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయశంకర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని కార్యకర్తలతో కలిసి నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి పాలనను ఎండగడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. టిఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల సమస్యలపై పోరాడుతుందని, మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం, ఆసరా పెన్షన్ల పెంపు వంటి హామీలను అమలు చేసే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించాలనేదే తమ పార్టీ అత్యున్నత సంకల్పమని ఆమె పేర్కొన్నారు. ఒక ఆడబిడ్డగా తనను రాష్ట్ర ప్రజలందరూ ఆశీర్వదించి, ఆదరించాలని కవిత కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లూరులో శంకర్ దాదా ఆర్ఎంపిలు

**- హద్దు మీరుతున్న ఆర్ఎంపీల వైద్యం.**
**- మెడికల్ షాప్ పర్మిషన్ ఒకరిది నడిపేదిఆర్ ఎంపి విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగం ప్రైవేట్ హాస్పిటల్స్‌తో కమిషన్ దందాలు జిల్లా వైద్యాధికారుల అరకొర దాడులు.**
**- ఆర్ఎంపీ, పీఎంపీల వ్యవస్థపై ఫోకస్ పెట్టాలంటున్నా ప్రజలు**






**మంగపేట, జూన్ 20డీడీ 9 వార్త డీడీ 9స్పెషల్ స్టోరీ**
పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే. దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. మంగపేట మండలంలోని పలు పల్లెల్లో ఆర్ఎంపిల క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సినిమాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఆర్ఎంపి డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తి వంటి చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్ కు అనుబంధంగా మెడికల్ షాప్స్, పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు చేసేస్తున్నారు.విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగంమంగపేట మండలం మల్లూరులో కొందరు ఆర్ఎంపీ డాక్టర్లు యాంటీబయోటిక్స్‌తో పాటు స్టెరాయిడ్స్ వంటి వాటిని రోగులకు ఇస్తున్నారు అనేది బహిరంగ రహస్యమే. స్పెషలైజేషన్ చేసి అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను గ్రామాల్లో ఆర్ఎంపీలు రెఫర్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. అంతటితో ఆగని కొందరు ఆర్ఎంపీలు అర్హత లేకున్న ప్రిస్క్రిప్షన్ రాయడంతో పాటు ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు ఇంజక్షన్లను ఇస్తున్నారు. ఆర్ఎంపీ ల దగ్గరికి వచ్చిన వారి ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలకు కారణం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన ఆర్ఎంపి లు పరిధికి మించి వైద్యం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రైవేట్ హాస్పిటల్స్‌తో కమిషన్ దందాలు

రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అత్యధికంగా ప్రైవేట్ ఆస్పత్రులతో పాటు మెడికల్ టర్నోవర్‌కు ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా ఉంది. జిల్లాలో ఉన్న కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులతో పాటుగా ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్స్, పాథాలజీ ల్యాబ్స్‌తో కుమ్మక్కు అయిన మంగపేట మండలంలోని మల్లూరు లో ఆర్ఎంపీలు కమిషన్ దందాలకు తెర లేపారు. ప్రథమ చికిత్సకై వచ్చిన వారికి లేని రోగాలను అంటగట్టి ప్రైవేట్ ఆస్పత్రుల పాలు చేస్తున్నారు. రోగం చిన్నదే అయినా ఆ భయాన్ని పెద్దగా చూపి లక్షల్లో గుంజుతున్నారు. ఒక్కో పేషంట్‌ను రెఫర్ చేస్తే రోగాన్ని బట్టి 40శాతం నుండి 60శాతం కమిషన్ ఆర్ఎంపీలకు ఇస్తూ మరికొందరు పేషెంట్లను తీసుకువచ్చే విధంగా యాజమాన్యాలు ప్రోత్సహిస్తున్నాయి.కఠిన చర్యలు అవసరంప్రథమ చికిత్స ముసుగులో అర్హతకు మించిన వైద్యం చేస్తూ యాంటీబయాటిక్స్ స్థిరాయిడ్స్ వంటి వాటిని వాడుతున్న ఆర్ఎంపీల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఏదైనా అనర్థంఆర్జరిగినప్పుడే మాత్రమే మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు రైడ్స్ చేస్తున్నారని మిగిలిన సందర్భాలలో కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఆఫీసర్లు ఇలాంటి శంకర్ దాదా ఆర్ఎంపిలపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారజిల్లా వైద్యాధికారుల అరకొర దాడులు..

జిల్లాలో ఫిర్యాదులు అందినప్పుడు జిల్లా వైద్యాధికారులు అప్పుడప్పుడు జిల్లాలోని పలు ఆర్ఎంపీ డాక్టర్ లకు సంబంధించిన ప్రాథమిక చికిత్స కేంద్రాలలో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా 10 నుంచి 20వేల వరకు మందులను నిల్వ ఉంచిన వాటిని సీజ్ చేసి వారికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు అనంతరం ఆర్ఎంపీ డాక్టర్లు తమకేమీ పట్టనట్లుగా వారి వైద్యం వారి మందులు వారి సంపాదన కొనసాగిస్తూ వారి ప్రాథమిక చికిత్స కేంద్రాలను పెద్ద పెద్ద హాస్పిటల్ లాగా చూపించుకుంటూ మా దగ్గరికి వస్తే చికిత్స వెంటనే నయమవుతుందంటూ రోగులను మోసం చేస్తూ ఆర్థికంగా సంపాదించుకుంటున్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల వ్యవస్థపై ఫోకస్

"టీఎస్ మెడికల్ కౌన్సిల్ హెచ్చరిక "

నకిలీ వైద్యులపై ఉక్కుపాదం మోపుతామని స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఇదివరకే స్పష్టం చేసింది. ప్రథమ చికిత్స పేరిట విచ్చలవిడిగా యాంటీ బయోటిక్స్,స్టెరాయిడ్స్ ప్రయోగిస్తే నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్ ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఫస్ట్ టైమ్ పట్టు బడితే రూ.5 లక్షల ఫైన్, ఒక సంవత్సరం జైలు శిక్ష ఉంటుందని అదేవిధంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ల్యాబ్ లు , ఫార్మసీలను నిర్వహిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించింది.

# మొట్లగూడెంలో బడికి రాని బడి పంతులు

**- విద్యార్థులు హాజరు - బడి పంతులు గైర్హాజరు**
**- అధికారుల నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణం**









**మంగపేట,జూన్ 20 డీడీ 9 వార్త**
విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించాల్సిన ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు అవుతున్న సంఘటనలు ఏజెన్సీ ప్రాంతమైన మంగపేట మండలంలో పరిపాటిగా మారింది. తాజాగా చోటుచేసుకున్న ఘటన ఇందుకు బలం చేకూరుస్తుంది. మండలంలోని మల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని మొట్లగూడెం గిరిజన ప్రాథమిక పాఠశాలలో గతంలో సుమారు 15 మంది విద్యార్థులు ఉండేవారు. అక్కడ పనిచేసే ఉపాధ్యాయుడు పాఠశాలకు సక్రమంగా రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పక్క పాఠశాలకు పంపించారు. దీనితో కేవలం ఇద్దరు విద్యార్థులు మాత్రమే రెగ్యులర్ గా పాఠశాలకు వస్తున్నారు. పాఠశాలలో విధులు నిర్వహించవలసిన ఉపాధ్యాయుడు శనివారం విధులకు హాజరు కాలేదు. ఈ క్రమంలో పాఠశాలకు చేరుకున్న ఇద్దరు విద్యార్థులు చేసేదేం లేక అక్కడే ఆడుతూ పాడుతూ గడిపి వెంటనే ఇంటికి వెళ్ళిపోయారు. వాస్తవానికి సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలల్లో టీచర్ వివిధ కారణాలతో విధులకు గైర్హాజరు అయితే సంబంధిత చుంచుపల్లి హెచ్ఎం వేరే టీచర్ ని అక్కడికి పంపించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే చుంచుపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో హెచ్ఎం ఎవరిని పంపించకపోవడం తో పిల్లలు యథేచ్ఛగా పాఠశాల పరిసరాల్లో ఆడుతూ కనపడటంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.గతంలో కూడా ఈ ఉపాధ్యాయుడు ముందస్తు సమాచారం లేకుండానే విధులకు హాజరు కాలేదు అయినా దీనికి సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.ఈ విషయం పై చరవాణిలో అతనిని ప్రయత్నించగా అతను అందుబాటులో కి రాలేదు.

# సమస్యల వలయంలో చెన్నగుకుంట ప్రభుత్వ బడి!

**- మాకు స్కూలు బిల్డింగ్ కట్టించండి**






**మంగపేట జూన్ 20డీడీ 9 వార్త**
ప్రభుత్వాలు విద్యా వ్యవస్థకు పెద్దపీట వేస్తున్నామని చెప్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పల్లెటూరి పిల్లల చదువులు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. దీనికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది ములుగు జిల్లా మంగపేట మండలంలోని చెనగకుంట గ్రామ ప్రాథమిక పాఠశాల. ఈ గ్రామంలోని ప్రభుత్వ బడికి కనీస సౌకర్యాలు లేకపోవడంతో పేద విద్యార్థులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మా గ్రామంలో స్కూల్ బిల్డింగ్ లేకపోవడం వల్ల పిల్లలు కూర్చోవడానికి, చదువుకోవడానికి సరైన వసతి కరువైందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు గ్రామంలో బడి ఉందా లేదా అనేలా పరిస్థితి తయారైందని, వర్షాకాలంలో మరియు ఎండ తీవ్రతకు పిల్లలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావని స్థానికులు వాపోతున్నారు.భవన సమస్యతో పాటు పాఠశాలలో విద్యాబోధన కూడా అస్తవ్యస్తంగా మారింది. ప్రస్తుతం ఈ పాఠశాలలో కేవలం ఒకే ఒక్క ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నారు. ఆ ఒక్క టీచరే అన్ని తరగతుల విద్యార్థులకు ఒకేసారి పాఠాలు చెప్పాల్సి వస్తోంది. అంతేకాకుండా, ఆయన ఏదైనా అత్యవసర పనిపై లేదా అనారోగ్యంతో సెలవు పెడితే ఆ రోజు బడి పూర్తిగా మూతపడే పరిస్థితి నెలకొంది. దీనివల్ల పిల్లలు చదువులో వెనుకబడిపోతున్నారని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మా చెన్నగుకుంట గ్రామ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. మా గ్రామానికి కొత్త స్కూల్ బిల్డింగ్‌ను మంజూరు చేయడంతో పాటు, వెంటనే మరొక అదనపు ఉపాధ్యాయుడిని కేటాయించి నాణ్యమైన విద్య అందేలా చూడాలి.అని గ్రామస్థులు వినమ్రంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి..!

**- 'జై కిసాన్' అంటే రైతుపై భారమా..?**
**- వరికి వంద... ఎరువులకు ఏడొందలు!**
**- యూరియా ఆన్‌లైన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి: కడారి సునీల్**



**పెద్దపల్లి బ్యూరో, జూన్19 (డీడీ9 వార్త):**
ఖరీఫ్ సాగు ప్రారంభమైన సమయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను పెంచి అన్నదాతలపై అదనపు భారం మోపుతోందని సీపీఐ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు కడారి సునీల్ విమర్శించారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..., రైతులు పండించిన ధాన్యాన్ని బీ–గ్రేడ్ పేరిట తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇప్పటికే నష్టపరిచారని, ఇప్పుడు వరి మద్దతు ధరలో స్వల్ప పెంపు చేసి ఎరువుల ధరలను భారీగా పెంచడం ద్వారా రైతుల నడ్డి విరుస్తున్నారని అన్నారు.వరికి క్వింటాల్‌కు రూ.100 మాత్రమే పెంచిన ప్రభుత్వం, ఎరువుల ధరలను రూ.1450 నుంచి రూ.2100 వరకు పెంచి ఒక్కో రైతుపై వందల రూపాయల అదనపు భారం మోపిందని ఆరోపించారు. ఇది రైతులకు ఇచ్చే ప్రోత్సాహం కాదని, "జై కిసాన్" నినాదానికి విరుద్ధమని పేర్కొన్నారు.అంతేకాకుండా యూరియా పంపిణీని ఆన్‌లైన్ విధానానికి పరిమితం చేయడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. యూరియా ఆన్‌లైన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న సులభమైన పంపిణీ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించి రైతులకు ఉపశమనం కల్పించాలని, వ్యవసాయ రంగాన్ని ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కడారి సునీల్ కోరారు.

# ఆపదలో అండగా హరీష్ రెడ్డి.. నిరుపేద కుటుంబానికి సహాయం

**- నెల రోజుల నిత్యావసర సరుకులు, బియ్యం అందజేసి అండగా నిలిచిన వీఎచ్ఆర్ ఫౌండేషన్**



**పెద్దపల్లి బ్యూరో, జూన్ 20 (డీడీ9 వార్త):** పెద్దపల్లి జిల్లా రామగుండం నగరంలోని 23వ డివిజన్ ప్రగతి నగర్‌కు చెందిన బద్రి లక్ష్మి అనే నిరుపేద మహిళ ఇటీవల తన తల్లిని కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక, నైతిక సహాయాన్ని అందించారు.వీఎచ్ఆర్ టీం సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న హరీష్ రెడ్డి, బాధిత కుటుంబానికి నెల రోజుల పా సరిపడే నిత్యావసర సరుకులు మరియు బియ్యం సంచిని అందజేసి అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఫోన్ ద్వారా మాట్లాడిన హరీష్ రెడ్డి, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు వీఎచ్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా తమకు సమాచారం అందించాలని బాధితురాలు బద్రి లక్ష్మికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి సతీష్, కంకల దేవేందర్, బూరుగు వంశీకృష్ణ, కదర్ల శ్రీధర్, శ్రీకర్, వినయ్, మనోజ్, అజయ్ నిజాం తదితరులు పాల్గొన్నారు. స్థానికులు వ్యాళ్ల హరీష్ రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.

# జూన్ 23న రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు

**- ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలి: ఏబీవీపీ ఎస్ఎఫ్‌డీ జిల్లా కన్వీనర్గొట్టె ఉదయ్**




**పెద్దపల్లి బ్యూరో, జూన్ 20 (డీడీ9 వార్త):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ జూన్ 23న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఏబీవీపీ ఎస్ఎఫ్‌డీ జిల్లా కన్వీనర్ గొట్టె ఉదయ్ ప్రకటించారు.
ఈ మేరకు గోదావరిఖనిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..., రేషనలైజేషన్ పేరుతో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టడంలో విఫలమైందని విమర్శించారు.
ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు కల్పించే విద్యాహక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్–టీచింగ్ పోస్టుల భర్తీ, గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాల నిర్మాణం, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.పాఠశాలలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తన విధానాలను మార్చుకొని ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, లేకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి ఒరుగొండ రుషిక్, రుద్రాన్ష్, మణిదీప్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్

**- రవాణా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : ఎస్సై తాజుద్దీన్**



**గోవిందరావుపేట,జూన్ 20( డిడి 9వార్త)**
రవాణా నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేయనున్నట్లు పసర పోలీస్ స్టేషన్ ఎస్సై తాజుద్దీన్ హెచ్చరించారు. ట్రాక్టర్, కారు, ఆటో, ద్విచక్ర వాహనాల యజమానులు, డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఇప్పటికే ట్రాక్టర్, కారు, ఆటో, ద్విచక్ర వాహనాల యజమానులకు పలుమార్లు అవగాహన కల్పించడంతో పాటు కౌన్సిలింగ్ కూడా నిర్వహించినప్పటికీ కొందరిలో మార్పు కనిపించడం లేదని తెలిపారు. వాహనాలకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, పొల్యూషన్ సర్టిఫికేట్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ వంటి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.అలాగే ట్రాక్టర్లు సహా అన్ని వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రేపటి నుంచి సరైన పత్రాలు లేని వాహనాలు, రేడియం స్టిక్కర్లు లేని ట్రాక్టర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాటిని సీజ్ చేస్తామని ఎస్సై తాజుద్దీన్ స్పష్టం చేశారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని, ప్రతి ఒక్కరూ రవాణా నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## యోగాతో ఆరోగ్యం.. యోగాతో ఆనందం

**- ఆర్జీ-1 ఏరియా లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ**
**- విద్యార్థుల యోగా విన్యాసాలు ఆకట్టుకున్నాయి**







**పెద్దపల్లి బ్యూరో, జూన్ 20 (డీడీ9 వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్జీ-1 ఏరియా ఆధ్వర్యంలో స్థానిక గోదావరి కళా ప్రాంగణం, జీఎం కాలనీ గ్రౌండ్‌లో సామూహిక యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఒక రోజు ముందుగానే ఈ వేడుకలను నిర్వహించారు.కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పాల్గొన్న వారందరితో యోగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ..., యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలికి మార్గదర్శకమని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రతను పెంపొందించుకో వచ్చని తెలిపారు.సింగరేణి పాఠశాల, సరస్వతి శిశు మందిర్, జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ప్రదర్శించిన యోగా విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సేవా సభ్యులు కూడా ప్రత్యేక యోగా ప్రదర్శనలు నిర్వహించి యోగా ప్రాముఖ్యతను వివరించారు.అలాగే ఆర్జీ-1 ఏరియాలోని జీడీకే 1,3, 2,2ఏ, 11 ఇంక్లైన్, ఓసీ-5తో పాటు వివిధ గనులు, శాఖల్లో ఉద్యోగులచే సామూహిక యోగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ జనరల్ మేనేజర్ సుజయ్ ముజేందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రంగు శ్రీను, అధికారుల సంఘం ప్రతినిధి పి. శ్రీనివాస్, ఎస్ఓ టు జీఎం చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, అధికారులు మోహన్‌రావు, శ్రావణ్ కుమార్, హనుమంతరావు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.రామగుండం ఏరియా-1 పరిధిలోని అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యోగా శిక్షకులు, సేవా సభ్యులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని యోగా ద్వారా ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెంపొందించుకున్నారు.

## మాటల్లో కాదు.. చేతల్లో చూపిన సర్పంచ్ సుమలత.

**- గత కొన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన బజార్‌కు పునర్జీవం..**
**- ప్రజల ప్రశంసలు అందుకుంటున్న సర్పంచ్: సుమలత**



**గోవిందరావుపేట, జూన్ 19 (డి డి 9 వార్త)**
ప్రజా సమస్యల పరిష్కారంలో మాటలకు కాకుండా చేతలకు ప్రాధాన్యం ఇస్తూ పస్రా గ్రామపంచాయ తీ సర్పంచ్ భూక్య సుమలత మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని ఐదవ వార్డులో ఉన్న ఏడుకొండలు బజార్ ప్రాంతాన్ని రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని శుక్రవారం మొరంతోలించి శుభ్రపరిచారు.సర్పంచ్ భూక్య సుమలత, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా బజార్ ప్రాంతంలో రహదారి సౌకర్యాలు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, గతంలో పలువురు ప్రజాప్రతినిధులు ఈ సమస్యను పట్టించుకోలేదని స్థానికులు పేర్కొన్నారు.అయితే ప్రస్తుత సర్పంచ్ భూక్య సుమలత ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే స్పందించి మొరం వేయించి బజార్ ప్రాంతాన్ని సౌకర్యవంతంగా మార్చారని గ్రామస్తులు కొనియాడారు. వర్షాకాలంలో బురద, నీటి నిల్వల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం అభినందనీయమని అన్నారు.గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజ లకు అవసరమైన మౌలిక కల్పనలో సర్పంచ్ సుమలత చొరవ చూపుతున్నారని, ఇదే స్ఫూ ర్తితో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానికులు ఆకాంక్షించారు. ప్రస్తుతం ఏడుకొండలు బజా ర్ ప్రాంతంపరిశుభ్రంగా,రాకపోకలకుఅనుకూలంగా మారడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## సింగరేణి దొంగతనాలకు కాంట్రాక్టర్లను బలి చేయొద్దు

**- ఆర్జీ-3లో భద్రతా వైఫల్యాలపై స్వతంత్ర విచారణ జరపాలి: మొలుమూరి శ్రీనివాస్**
**- రూ.32 లక్షల రికవరీని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్**



**పెద్దపల్లి బ్యూరో, జూన్ 20 (డీడీ9 వార్త):**
సింగరేణి ఆర్జీ-3 ఏరియాలో వరుసగా జరుగుతున్న దొంగతనాలకు కాంట్రాక్టర్లను బాధ్యులను చేయడం సరైన విధానం కాదని, అసలు భద్రతా వైఫల్యాలకు కారణమైన అధికా రులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..., గత ఆరు నెలల కాలంలో ఆర్జీ-3 ఏరియాలో భారీ స్థాయిలో కాపర్ కేబుళ్లు, విలువైన సామాగ్రి చోరీకి గురయ్యాయని అన్నారు. డ్రాగ్‌లైన్, ఓసీపీ-1, 701, 702, 703 స్ప్రెడర్లు, 301, 302, 303 క్రషర్లు, ఏఎల్పీ మైన్లు, స్టోర్ల వంటి కీలక ప్రాంతాల్లో వందల మీటర్ల కేబుళ్లు మాయమవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమన్నారు.సంస్థలో భద్రతా వ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. కంపెనీ సెక్యూరిటీకి బదులుగా ప్రైవేట్ సెక్యూరిటీని నియమించడం, చెక్‌పోస్టులను ఎత్తివేయడం, గార్డు పోస్టులను తగ్గించడం, పెట్రోలింగ్ మరియు ఇంటెలిజెన్స్ వ్యవస్థలను బలహీనపరచడం వల్ల దొంగతనాలు పెరిగాయని విమర్శించారుకార్మికులు, సీనియర్ గార్డులు, ఇన్‌స్పెక్టర్లు ముందుగానే హెచ్చరించినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని అన్నారు. అసలు దొంగలను పట్టుకోవాల్సింది పోయి, విచారణ పూర్తికాకుండానే శ్రీజా ఇన్ఫ్రా , మ్యాక్ ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థలపై రూ.32 లక్షల రికవరీ విధించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై స్వతంత్ర ఉన్నతస్థాయి కమిటీతో విచారణ జరపాలని, అవసరమైతే సీబీఐ లేదా విజిలెన్స్ దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు. భద్రతా వైఫల్యాలకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థలపై విధించిన రికవరీని వెంటనే రద్దు చేయాలని కోరారు.అలాగే ఐఈడీ నిబంధనల ప్రకారం పూర్తి స్థాయి కంపెనీ సెక్యూరిటీ వ్యవస్థను పునరుద్ధరించాలని, చెక్‌పోస్టులు, పెట్రోలింగ్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను వెంటనే బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణి ఆస్తుల రక్షణే తమ లక్ష్యమని, ఈ అంశాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ వ్యవహారంలో నిజాలు వెలుగులోకి వచ్చే పోరా టం కొనసాగిస్తుందని మొలుమూరి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## ఘనంగా వడ్డేపల్లి రామచందర్ జన్మదిన వేడుకలు

**- తబిత ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బీజేపీ శ్రేణులు**





**పెద్దపల్లి బ్యూరో, జూన్ 20 (డీడీ9 వార్త):**
జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి సూచన మేరకు స్థానిక తబిత ఆశ్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారుల సమక్షంలో వడ్డేపల్లి రామచందర్ జన్మదిన వేడుకలను నిర్వహించి, అనంతరం చిన్నారులకు అన్నదానం చేశారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అండగా నిలవడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.వడ్డేపల్లి రామచందర్ ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యా తో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, జక్కన్న బాలు, జక్కుల పద్మ, బూడిద హర్ష, చిలువేరు కుమార్, హనుమాన్ల వెంకటేష్, కుమార్, ఏరుకొండ తిరుపతి, సింగారం శ్రీకాంత్, ఓబీసీ మోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనాల్సిందే..

**- రైతుల కోసం మానిఫెస్టో లో పెట్టిన అంశాలను అమలు చేయాలి..**
**BRS పార్టీ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ ప్రెసిడెంట్ కుంట లక్ష్మణ్.**

**మణుగూరు.జూన్ 20(డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు పార్టీ కార్యాలయంలో శనివారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించిన మణుగూరు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావుపట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్ లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో అధికారంలోకి రావడం కొరకు అమలు కానటువంటి అడ్డగోలు హామీలు ఎడాపెడ ఇస్తూ ఎన్నో బహిరంగ సభల్లో రైతులను ఆదుకుంటాం, రైతులకు అది చేస్తాం ఇది చేస్తాం అని హామీల మాయ మాటలు చెప్పి,కెసిఆర్ రైతుబంధు రెండు ధపాలే వేస్తున్నాడు అదే మేము వచ్చిన తర్వాత మూడో దఫా కూడా రైతుబంధు వేస్తామని ప్రగల్భాలు పలికినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పుడు పదవి ఎక్కిన తర్వాత మొన్న జరిగినటువంటి యాసంగి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు తీవ్రమైన అన్యాయం చేసి సమయానికి ధాన్యాన్ని కాటాలు పెట్టకుండా, లారీలు పంపించి ధాన్యం ఎత్తకుండా చాలా ఇబ్బందులకు గురి చేసినటువంటి సందర్భం తెలంగాణ రాష్ట్ర రైతాంగం మొత్తం చూశారు. ఒకవేళ కాంటాలు పెట్టి లారీలో ధాన్యం ఎత్తి మిల్లు దగ్గరికి ధాన్యం వెళితే మిల్లర్లు పెట్టేటువంటి ఇబ్బందులు, చిత్రహింసలకు రైతులు ఆ యొక్క ధాన్యం బస్తాల మీదనే ప్రాణాలు వదిలినటువంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో చూసాం. నిన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం ఆదేశాల ప్రకారమే ధాన్యం కొంటామని చెప్పడం సిగ్గుమాలిన మాటగా మేము అభివర్ణిస్తున్నాం అని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు కన్నీరే మిగిలింది తప్ప ఒరిగింది ఏమీ లేదని,రైతులు దిక్కుతోచని స్థితిలోకి నెట్టివేయబడ్డారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం తమ పద్ధతి మార్చుకొని రైతులకు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి మేనిఫెస్టోలో ఏదైతే రైతులకు ఉపయోగమైనటువంటి విషయాలు పేర్కొన్నారో వాటిని తక్షణమే అమలు చేయకపోతే టిఆర్ఎస్ పార్టీ నుండి తీవ్రమైనటువంటి పరిణామాలు ఎదుర్కోక తప్పదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, ముత్యంబాబు, వట్టంరాంబాబు, అడపా అప్పారావు, ఎడ్ల శ్రీనివాస్, ముద్దంగుల కృష్ణ, అక్కి నరసింహారావు, తడికమల ప్రభుదాస్, వేల్పుల సురేష్, జావిద్ పాషా, తురక రామకోటి, వడ్లూరి రాంబాబు, వనమాల రాంబాబు, రావులపల్లి వెంకటేశ్వర్లు, బోసెట్టి రవి, గుర్రం సృజన్, జక్కం రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కళ్ళలో వెలుగు.. ప్రజల గుండెల్లో భూక్య జంపన్న.

**డీ డీ 9 వార్త, ములుగు :**
రెండున్నరేళ్లలో ములుగు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలలో 29 సార్లు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ఇప్పటివరకు 4032 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతం 17,352 మందికి ఆరోగ్య పరీక్షలు చేయించిన భూక్య జంపన్న ప్రజాసేవలో మరో మైలురాయి.. భూక్య జంపన్న సేవ యజ్ఞానికి ప్రజల జేజేలు వేల కుటుంబాల ఆశాకిరణం భూక్య జంపన్న సేవలు“ఇంటికి పెద్ద కొడుకులా అండగా నిలుస్తున్న జంపన్న” అంటూ ఆశీర్వదిస్తున్న వృద్ధులు29వ విడత ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకొని ప్రత్యేక బస్సులో ప్రజలతో కలిసి ప్రయాణం చేసిన జంపన్న ఆపరేషన్ తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు వివరిస్తూ ప్రజలతో ప్రత్యేక బస్సులో ప్రయాణించి విజయవంతంగా ములుగు చేరుకున్న ప్రజలు ములుగు జిల్లాలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు వేలాది మంది పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. 29వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేసుకున్న వృద్ధులు, ప్రజలు తమ సొంత గ్రామాలకు చేరుకుని ఆనందం వ్యక్తం చేశారు.కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జంపన్న చేపట్టిన ఈ సేవా యజ్ఞం జిల్లాలో విశేష ఆదరణ పొందుతోంది. చికిత్స కోసం ఆస్పత్రులకు తరలించడం నుంచి ఆపరేషన్లు పూర్తయ్యాక సురక్షితంగా తిరిగి గ్రామాలకు చేర్చడం వరకు ప్రతి అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని లబ్ధిదారులు తెలిపారు.గత రెండున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమాల ద్వారా ఇప్పటివరకు 17352వేల మందికి పైగా ప్రజలకు బీపీ, షుగర్, ఇతరేతర పరీక్షలు నిర్వహించి డాక్టర్ సలహా మేరకు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు , ఇప్పటిదాకా 4,032 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు చేయించినట్లు నిర్వాహకులు భూక్య జంపన్న వెల్లడించారు. దీంతో వేలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, జంపన్న తమ ఇంటి పెద్ద కొడుకులా అండగా నిలిచి, ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజా సేవ చేస్తున్నారని కొనియాడారు. ఆయన సేవలకు కృతజ్ఞతగా వృద్ధులు ఆశీర్వదించారు. భూక్య జంపన్న నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. ప్రజలకు ఇంతగా సేవ చేస్తున్న జంపన్నకు భవిష్యత్తులో మరింత బాధ్యతలు వస్తే పేదలకు మరింత న్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.కంటి చూపు సమస్యల గురించి ఎక్కడ చర్చ జరిగినా గుర్తుకు వచ్చే పేరుగా జంపన్న నిలుస్తున్నారని, వేలాది మందికి వెలుగులు పంచుతున్న ఆయన సేవా యజ్ఞం జిల్లాలో ఆదర్శంగా మారిందని స్థానికులు పేర్కొన్నారు.



# ఆర్లగూడెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో అకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో బి రాహుల్






**జూన్ 20 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు వారికి ఇష్టమైన కళలు క్రీడల పట్ల మక్కువ కలిగించి వారిలో దాగివున్న ప్రతిభా నైపుణ్యాలను ఇప్పటి నుండే వెలికి తీయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు తరగతి గదులు లైబ్రరీ రూము, డైనింగ్ హాల్ ,విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని మరియు పిల్లలకు సరఫరా చేసే నోట్ బుక్స్ టెక్స్ బుక్స్ అలాగే మండలంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమం ఎలా జరుగుతుందో ఫోన్లో వీడియో ద్వారా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులకు తమ గ్రామాలకు వెళ్లి తిరిగి పాఠశాలకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా విద్యార్థుల యొక్క మానసిక స్థితిగతులను హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు గమనించి వారికి సకాలంలో వైద్యం చేయించాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని కనుక రాత్రిపూట విద్యార్థులు ఎవరు బయటకు రాకుండా చూడాలని, ప్రతిరోజు వంటగది శుభ్రం చేసి మెనూ ప్రకారము విద్యార్థులకు వేడిగా ఉన్న ఆహారాన్ని వడ్డించాలని అన్నారు. పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల చుట్టూ వర్షపు నీరు నిలవకుండా సైడ్ డ్రైన్లు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం చిన్న ఆర్లగూడెం మరియు కొంగ వాగు గుంపు జిపిఎస్ పాఠశాలలను పరిశీలించి పిల్లల చేత ఉద్దీపకం వరకు బుక్ లోని అంశాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ సంవత్సరం ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మార్పులు చేర్పులు చేయడం జరిగిందని, సంబంధిత ఉపాధ్యాయులు ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలను పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వాటి అర్థాలను వారి చేత చెప్పించాలని అలాగే ప్రతిరోజు బోధించే పాఠ్యాంశాలతో పాటు అదనంగా విద్యార్థులకు వారికి ఇష్టమైన వ్యాసరచన, క్విజ్, నాటికలు, ఏకపాత్రాభినయానికి సంబంధించిన కలల పట్ల అవగాహన కలిగించాలని ఉపాధ్యాయులకు సూచిస్తూ వీటితోపాటు క్రీడలపై కూడా మక్కువ కలిగించాలని అన్నారు. సరదాగా పిల్లలతో క్రికెట్ ఆడి దానికి సంబంధించిన మెలకువలు చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సోమశేఖర్, వార్డెన్ లక్ష్మణరావు, ఎస్సీ ఆర్ పి విటల్, జిపిఎస్ పాఠశాల హెచ్ఎంలు పాపారావు, కన్నారావు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణిని సన్మానించిన సర్పంచ్ సులోచన దావీదు



**బోనకల్,జూన్ 20,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని జానకిపురం గ్రామ పంచాయతీ అభివృధి ప్రణాళికలో బాగంగా గ్రామ సర్పంచ్ సులోచన దావీదు,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వార్డు సభ్యుల తో గ్రామసభ నిర్వహించారు.గ్రామ సభ అనంతరం టేబుల్ టెన్నిస్ క్రీడలలో పాల్గొంటున్న ఇదే గ్రామానికి చెందిన గద్దల సిరిని సన్మానించారు.క్రీడాకారిణి సిరిని ఉద్దేచించి కర్లకుంట సులోచనదావీదు మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సి.యం కప్ క్రీడా పోటిలలో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించిందని సర్పంచ్ అన్నారు.రిటైర్డ్ ఏ ఎస్సై కర్లకుంట దావీదు మాట్లాడుతూ సిరి క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్స్ తో పాటు ఇంకా అనేక పథకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యి తెలంగాణ రాష్ట్రం నుండి అండర్ -17 బాలికల విభాగంలో కేరళ,తమిళనాడు రాష్ట్రల వేదిక గా జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలలో పాల్గొని తన ప్రతిభను కనబరిచిందని తెలిపారు.జానకీపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో ఆడుచున్నందుకు తన ఆనందాన్ని వ్యక్త పరుస్తూ క్రీడాకారిణి సిరిని మోమెంట్ తో పాటు శాలువా కప్పి తన బహుమతిగా ఐదు వేల రూపాయలు నగదును ఇచ్చి సత్కరించారు.అంతేకాకుండా క్రీడా రంగంలో రాణించి జానకీపురం గ్రామం నుండి తెలంగాణ రాష్టానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడల యందు జాతీయ స్తాయిలో రాణిస్తున్న సిరిని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.చిన్న వయసులోనే టేబుల్ టెన్నిస్ క్రీడల్లో రాణించి చక్కటి ప్రతిభను కనబరుస్తున్న సిరిని గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ శ్రీ భూపతిరావు,వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు అభినందించారు.టేబుల్ టెన్నిస్ క్రీడలో రాణించడానికి ఖమ్మం ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇస్తున్న కోచ్ ఓలేటి సాంబమూర్తి కఠోరమైన క్రీడా శిక్షణ,క్రమశిక్షణ సూచనలు,సలహాల వల్లే ఈ స్థాయికి వెళ్లగలిగిందని సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# చాట్ల వనజ కుటుంబానికి పరామర్శ -- అండగా ఉంటామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే పాయం..





**మణుగూరు.జూన్ 20(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం శంభునిగూడెం గ్రామానికి చెందిన చాట్ల వనజ ఆకస్మిక మరణం పట్ల పినపాక నియోజకవర్గ శాసనసభ్యుల పాయం వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం నాడు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.అదేవిధంగా, ఎమ్మెల్యే కోటాలో బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు. చాట్ల వనజ మరణానికి సంబంధించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్తయ్య, జిల్లా కార్యదర్శి ఖదీర్, మాజీ ఎంపీపీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత.

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి.**



**డిడి9వార్త / రామగుండం జూన్ 21:**

పెద్దపల్లి జిల్లా రామగుండం నగరంలోని 23వ డివిజన్ ప్రగతి నగర్‌కు చెందిన బద్రి లక్ష్మి అనే నిరుపేద మహిళ ఇటీవల తన తల్లిని కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి వెంటనే స్పందించారు.

వి హెచ్ ఆర్ టీం సభ్యులు సమాచారం అందించడంతో హరీష్ రెడ్డి నెల రోజుల పాటు సరిపడే నిత్యావసర సరుకులతో పాటు బియ్యం సంచిని అందజేసి ఆర్థికంగా అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన ఫోన్ ద్వారా మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు విహెచ్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా తమకు సమాచారం అందించాలని బాధితురాలు బద్రి లక్ష్మికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి సతీష్, కంకల దేవేందర్, బూరుగు వంశీకృష్ణ, కదర్ల శ్రీధర్, శ్రీకర్, వినయ్, మనోజ్, అజయ్ నిజాం తదితరులు పాల్గొన్నారు. స్థానికులు వ్యాల్ల హరీష్ రెడ్డి సేవా కార్యక్రమాలను అభినందించారు.

# ముమ్మారంగ సంత ఏర్పాటు పనులు.

- పనులను పరిశీలించిన సర్పంచ్ ఉ ఉప సర్పంచులు..
- త్వరలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారిచే ప్రారంభం.
- సంత పరిసర ప్రాంతాల్లో చెత్త వేయరాదని ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రజాప్రతినిధులు.





**మణుగూరు.జూన్ 20(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధి, డిగ్రీ కాలేజ్ రోడ్డులో ఏర్పాటు చేయబోవు సంత (అంగడి) పనులను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి ఆదేశాల మేరకు శనివారం నాడు సమితి సింగారం గ్రామపంచాయతీ కి చెందిన ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమితి సింగారం గ్రామపంచాయతీ ప్రజలకు అందుబాటులో సంతను (అంగడి) ఏర్పాటు చేయడం జరుగుతుందని,దానిని త్వరలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారిచే ఘనంగా ప్రారంభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. అలాగే స్థానిక ప్రజలు సమితి సింగారం గ్రామపంచాయతీ సంత పరిసర ప్రాంతాలలో ఎటువంటి చెత్తా మరియు ఇతర వ్యర్థ పదార్థాలను వెయ్యరాదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు కోలపిన్ని మానస,వేర్పుల నరేష్,ఎండి యాకూబ్ అలీ, నెట్టం రాధాకృష్ణ, గిరి అయ్యగారు , మచ్చ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి




**జనగామ జూన్ 20(డిడి 9వార్త ) బ్యూరో**

ధాన్యం కొనుగోళ్లు, రైతులకు బోనస్ చెల్లింపుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. రైతులకు బోనస్ చెల్లింపులు నిలిపివేయడమే కాకుండా, ధాన్యం కొనుగోళ్లపై కొత్త నిబంధనలతో ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకుని, పండించిన ప్రతి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ఓటరు జాబితా సవరణలో బీఎల్ఏలదీ కీలక పాత్ర

**- అవగాహన సదస్సులో తహసీల్దార్ కోట రవీందర్**



**భద్రాచలం, జూన్ 20 , డిడి9 వార్త**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా కీలక పాత్ర పోషించాలని భద్రాచలం తహసీల్దార్ కోట రవీందర్ అన్నారు. ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం నేపథ్యంలో శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు గణనలో భాగంగా బీఎల్‌వోలు ప్రతి ఇంటిని మూడు సార్లు సందర్శించి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఈనెల 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి ఓటరు గణన కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. అనంతరం జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేస్తామని పేర్కొన్నారు.

ముసాయిదాపై వచ్చే అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి ఆగస్టు 28 వరకు విచారణ, ధ్రువీకరణ ప్రక్రియ చేపడతామని తెలిపారు. అక్టోబరు 1న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు. ఇప్పటికే 85 శాతం ఓటరు మ్యాపింగ్ పూర్తయిందని, బీఎల్‌వోలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కారంలో పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుని ఆహ్వానించిన రైతు సంఘాలు నేతలు...

**- తుమ్మల తోనే అశ్వరావుపేట అభివృద్ధి అంటున్న అశ్వరావుపేట ప్రజానీకం**

**- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని, రాష్టంలో పామాయిల్ సాగు విస్తరణకు ఆయన చేస్తున్న కృషిని ప్రతిబింబించేలా తెలంగాణ రాష్ట్ర**



అశ్వరావుపేట:జూన్ 20(డిడి 9 వార్త)

నాలుగు దశాబ్దాల తుమ్మల రాజకీయం: 'పామాయిల్' విప్లవంతో తెలంగాణ వ్యవసాయానికి కొత్త కళ! 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం: సాగుబాటలో తుమ్మల మార్క్.. పామాయిలే లక్ష్యంగా ముందడుగు!లిమంత్రి తుమ్మల నలభై ఏళ్ల ప్రస్థానం: తెలంగాణను పామాయిల్ హబ్‌గా మార్చే దిశగా అడుగులు!లిఅనుభవాల పంద్రెండు.. వ్యవసాయంలో కొత్త ట్రెండు: పామాయిల్ సాగుపై మంత్రి తుమ్మల ప్రత్యేక ఫోకస్!లిలిరాజకీయ చాణక్యం నుండి హరిత విప్లవం వైపు: తెలంగాణ వ్యవసాయ శాఖలో తుమ్మల సరికొత్త అధ్యాయం!లితుమ్మల 40 వసంతాల రాజకీయం: పామాయిల్ రైతుల పాలిట 'కల్పవృక్షం' కానుందా?సాగు బాటలో తుమ్మల 'నలభై'.. పామాయిల్‌తో సరికొత్త రికార్డుల వేట!లివ్యవసాయ మంత్రి తుమ్మల 40 ఏళ్ల ప్రస్థానం: తెలంగాణలో పామాయిల్ సాగు నాలుగు దశాబ్దాలుగా తనతో పయనిస్తున్న రైతులు శ్రామికులు కర్షకులు అన్ని వర్గాల ప్రజలు ప్రతి పల్లెలో తుమ్మల రోడ్లు తుమ్మల హాస్పిటల్స్ తుమ్మల స్కూల్స్ తుమ్మల ఆశ్రమ పాఠశాలలు తుమ్మల జూనియర్ కాలేజీలు తుమ్మల అగ్రికల్చర్ కాలేజ్ తుమ్మల ఆర్ అండ్ బి రోడ్లు ఇలా చెప్పుకుంటూ పోతే మన కలం సరిపోదు మన కాగితశీ సరిపోదు అశ్వరావుపేట సత్తుపల్లి రేపు జరగబోవు మల్కారం ఆత్మీయ సమ్మేళనానికి తుమ్మల అభిమానులు అందరూ పాల్గొనవలసిందిగా కోరి ప్రార్థిస్తున్నాం

# రిటర్న్ సీడ్ పేరుతో రైతులకు టోకరా,నట్టేట మునిగిపోతున్న అన్నదాతలు.

**పేరు ఒకటి.. విత్తనం మరొకటి.. సీడ్ కంపెనీల మోసాలపై జేపీసీ అధ్యక్షుడు గొగ్గల కృష్ణ ఆగ్రహం..!**


**నిద్రమత్తు లో వ్యవసాయ శాఖ.. రిటర్న్ సీడ్ మాయలో రైతుల భవిష్యత్ ప్రమాదంలో..**



మణుగూరు.జూన్ 20(డి డి 9వార్త)

భద్రాద్రి జిల్లా,కరకగూడెం మండలంలో రిటర్న్ సీడ్ పేరుతో కొందరు విత్తన కంపెనీలు రైతులను మోసం చేస్తున్నాయని ఆదివాసి మండల అధ్యక్షుడు గొగ్గల కృష్ణ ఆరోపించారు. జనవరి నెలలో వేసిన రెండో పంటలకు సంబంధించి పలు కంపెనీల ప్రతినిధులు గ్రామాలకు వచ్చి అధిక లాభాలు వస్తాయని ఆశ చూపిస్తూ రైతులకు విత్తనాలు విక్రయిస్తున్నారని ఆయన తెలిపారు. అయితే కంపెనీ పేరు ఒకటి చెబుతూ, రైతులకు అందజేస్తున్న విత్తనాలు మరొకటిగా ఉండటం వల్ల రైతులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారని అన్నారు.నాసిరకం విత్తనాలా, నాణ్యమైన విత్తనాలా అనే విషయంపై స్పష్టత లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పంట సాగులో పెట్టుబడులు పెరిగిన ఈ సమయంలో సరైన విత్తనాల ఎంపిక రైతులకు అత్యంత కీలకమని, అలాంటి సమయంలో కొందరు వ్యాపారులు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.ప్రస్తుతం ఏ కంపెనీ విత్తనాలు కొనాలి, ఏవి నమ్మాలి అనే సందిగ్ధ పరిస్థితి రైతుల్లో నెలకొన్నదని తెలిపారు. ఈ వ్యవహారంలో వ్యవసాయ శాఖ అధికారులు తగిన పర్యవేక్షణ చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించకపోవడం, విత్తనాల నాణ్యతపై సరైన సమాచారం అందించకపోవడం కూడా సమస్యలకు ప్రధాన కారణమని అన్నారు.ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారులను ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని, బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. వెంటనే అధికారులు గ్రామాల వారీగా తనిఖీలు నిర్వహించి నాసిరకం విత్తనాలను విక్రయిస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు కూడా గుర్తింపు పొందిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, అనుమానాస్పదంగా ఉన్న విత్తనాల విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని గొగ్గల కృష్ణ సూచించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం, అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# గణేష్ టౌన్‌షిప్‌లో మంచినీటి సమస్య పరిష్కారానికి బోరు ఏర్పాటు



జనగామ,జూన్ 20(డిడి 9 వార్త )బ్యూరో

లింగాల ఘనపూర్ మండల పరిధిలోని ఎల్లుట్ల గ్రామంలోని గణేష్ టౌన్‌షిప్‌లో నెలకొన్న మంచినీటి కొరతను గుర్తించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బోరు వేయించారు. దీంతో స్థానికులకు తాగునీటి సమస్యకు ఉపశమనం లభించనుంది.ఈ కార్యక్రమంలో టౌన్‌షిప్ అధ్యక్షులు గుర్రం బాలరాజు గౌడ్, వార్డ్ సభ్యుడు గొరిగే సాయిలు, ఉపాధ్యక్షులు చిట్ల తిరుమల రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోర్నాల రమేష్, రిటైర్డ్ ఎస్ఐ కొయ్యడ రామచంద్రం, అమృత్ రెడ్డి, ధనజయ్, అశోక్, నరేష్ రెడ్డి, కోతి రాజు పాల్గొన్నారు.

# గబ్బెటలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



జనగామ, జూన్ 20(డిడి 9వార్త) బ్యూరో

రఘునాథపల్లి మండలంలోని గబ్బెట గ్రామ 9వ, 10వ వార్డుల పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్ గౌడ్ ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటస్వామి, వార్డు సభ్యుడు తాళ్లబెల్లి మహేష్, గ్రామ కార్యదర్శి మహేందర్, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కార్మిక వాడల పై పశువులను వదిలి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న పశువుల యజమానునులకు కౌన్సిలింగ్ నిర్వహించి ప్రమాదాలను అరికట్టాలి

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యస్.పి బి రోహిత్ రాజు కు వినతి పత్రాన్ని అందచేసిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**

మణుగూరు.జూన్ 20(డి డి 9వార్త)

భద్రాద్రి జిల్లా, మణుగూరు. సింగరేణి పీవీకాలనీ, బాంబే కాలనీ, సి టైప్ ప్రధాన రహదారి పై ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పోలీస్ నెట్ వర్క్ తో అనుసంధానం చేయాలని కార్మికుల కాలనీల్లోరాత్రి సమయాల్లో పోలీస్ భద్రతలను మరింత పటిష్ట పరుస్తూ కాలనీ ఏరియా లో గతంలో ఉన్న పోలీసు కంట్రోల్ రూమ్‌ను పునరుద్ధరించి అందులో సిబ్బందిని నియమించాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ బి రోహిత్ రాజు కు మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు యస్.పి ఆఫీస్ లో వినతి పత్రాన్ని అందచేశారు. సింగరేణి యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపి పోలీస్ శాఖకు గడచిన మూడు సంవత్సరాల క్రితం సి సి కెమెరాలు ఇవ్వడం జరిగిందని నేటి వరకు ఏర్పాటైన సి సి కెమెరాలు పోలీస్ స్టేషన్ నెట్ వర్క్ కు అనుసంధానం లేకపోవడం తో అత్యవసర సమాచారం లో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు.కాలనీల్లో పోలీసుల పెట్రోలింగ్ మరింత పెంపొందించి దొంగతనాలు అరికట్టాలని కోరారు. అర్ధరాత్రి వరకు అల్లరి మూకలు కాలనీ



నివాసాల్లో రహదారుల బ్రిడ్జిల పై కూర్చొని అల్లర్లు చేస్తున్నారని వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అత్యంత చిన్న వయసులో యువత మత్తు పదార్థాలకు బానిసగా మారుతున్నారని కాలనీ నిర్మానుష ప్రదేశాల్లో మత్తు పదార్థాలు స్వీకరించి కార్మిక కుటుంబాలను భయాందోళనకు గురి చేస్తున్నారని తెలిపారు.కాలనీలో మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకొని యువత ఉజ్వల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయాలని కోరారు.గతంలో కాలనీ ప్రాంతంలో పనిచేసిన పోలీసు కంట్రోల్ రూమ్ కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా భరోసాగా ఉండేదని, దానిని తిరిగి ప్రారంభిస్తే అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సేవలు కార్మిక కుటుంబాలకు మరింత వేగంగా అందుతాయని ఆయన తెలిపారు. పీవీ కాలనీల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువుల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల ఒక ఆవు దాడి చేయడంతో కార్మికుడి తల్లి వృద్ధురాలు మృతి చెందిన ఘటన కార్మిక వారి కుటుంబ సభ్యుల్లో తీవ్ర భయ ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సైబర్ మోసాలపై వేగంగా స్పందించే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కాలనీ ఏరియా లో ఉన్న సి సి కెమెరాలను ఎప్పటికప్పుడు మర్మమతులు చేపట్టి వాటిని పూర్తి స్థాయిలో వాడుకలో ఉండే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల భద్రత దృష్ట్యా కాలనీల్లో 24 గంటల పోలీసు పెట్రోలింగ్ నిర్వహించి, శాంతిభద్రతలను మరింత కట్టుదిట్టం చేయాలని వినతి పత్రం రూపంలో పొందుపరచి జిల్లా పోలీసు శాఖను కోరినట్టు ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, బొద్దుల ప్రవీణ్ కుమార్. మొగిలి రాజయ్య, మనోహర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎమ్మెల్యే పాయం..

**- చాట్ల వనజ మరణ ఘటనపై వైద్య అధికారులను విచారించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.**








మణుగూరు.జూన్ 20(డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ నెల 14వ తేదీన చోటుచేసుకున్న చాట్ల వనజ మరణ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, విధుల్లో ఉన్న వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బందిని ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఐవీూా) గారితో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక అంబులెన్స్ అందుబాటులో ఉన్న రెండో అంబులెన్సు అవసరం కూడా ఉందని తక్షణమే రెండో అంబులెన్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు."ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం, అలసత్వం, బాధ్యతారాహిత్యం ప్రదర్శించిన వారిపై ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత. రోగులకు ఏ చిన్న ఆటంకం కలిగినా సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వైద్య బృందాన్ని తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ ముత్తయ్య గారు, డిస్టిక్ సెక్రెటరీ కదిర్ గారు, వైద్య అధికారులకు వైద్యులు ప్రభుత్వ అధికారులు సర్పంచులు, ఉపసర్పంచులు, వాడ్ నంబర్స్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాచన్నగూడెం లో అంగరంగ వైభవం గా బోడ్రయి,గ్రామదేవత ముత్యాలమ్మ తల్లీ అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ మరియు పోతురాజు శిరస్సులు మహోత్సవం

**- ముఖ్య అతిథి గా హాజరు అయ్యిన బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం**

**- వేదమంత్రాలు, మంత్రోచ్చరణ తో పూర్ణకుంభం తో సోయం కి ఘనా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు**

**- ఆలయ అభివృద్ధి నిమిత్తం 10,116/-రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అంధజేసిన భా.ర.స నాయకులు సోయం వీరభద్రం ...**







అశ్వరావుపేట:జూన్ 20 (డిడి 9 వార్త)

ఈ రోజు అశ్వరావుపేట (నియోజకవర్గం) ములకలపల్లి (మండలం) రాచన్నగూడెం గ్రామం లో గ్రామస్థులు ఆహ్వానం మేరకు నాభిశిల బోడ్రాయి గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లీ అమ్మ వార్ల దివ్య ప్రతిష్ఠ మహోత్సవం లో ముఖ్య అతిథి గా పాల్గొన్నా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం.వారికి వేద పండితులు మంగళవాయిద్యాలతో ఘనా స్వాగతం పలికి ఆహ్వానించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు .స్వామి వార్ల దివ్య ఆశీర్వాదలూ అంధరి పైన ఉండాలి అని సుఖసంతోషాలు నిండుగా వర్ధిల్లాలి అని అన్నారు .ఈ కార్యక్రమం లో రాచన్న గూడెం ఉప సర్పంచ్ వగ్గెల వెంకటేష్,మిడియం బాబురావు ,వగ్గెల వీరస్వామి ,మడకం లక్ష్మణుడు, వగ్గెల సురేష్ కుమార్ , వెంకటేష్,మిడియం శ్రీను,ఉకే.శ్రీరాములు తాటి రమణ,సూర్యనారాయణ పార్టీ ముఖ్య నాయకులు,యువజన కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు

# భద్రాచలంలో రూ.12 లక్షల విలువైన గంజాయి పట్టివేత; ఆరుగురి అరెస్టు

భద్రాచలం , జూన్ 20 , డిడి9 వార్త

భద్రాచలం పట్టణంలో ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు నిర్వహించిన తనిఖీల్లో భారీగా గంజాయి, నాటుసారా పట్టుబడ్డాయి. వీటి విలువ సుమారు రూ. 12 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.?వివరాల్లోకి వెళ్తే...ఎస్ఐ సీహెచ్ శ్రీహరిరావు తన సిబ్బందితో కలిసి స్థానిక కూనవరం రోడ్డులోని ఇసుక రీచ్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన పల్సర్ వాహనాన్ని ఆపి సోదాలు చేయగా, అందులో 21.100 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. వెంటనే అప్రమత్తమైన అధికారులు మహారాష్ట్రకు చెందిన ఆజార్ షకీల్ షేక్, షకీల్ షేక్, అంకుష్ వినాయక్ పవార్, వినాయక్‌వార్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఏపీలోని



చింతూరు నుంచి మహారాష్ట్రలోని తుల్జానగర్‌కు గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నట్లు వారు వెల్లడించారు.?మరో ఘటనలో, పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ద్విచక్ర వాహనంపై 30 లీటర్ల నాటుసారాను తరలిస్తున్న మడవి అయిత, చుక్కయ్య, కూరం అర్జున్‌లను అధికారులు అరెస్టు చేశారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుల్స్ శివకుమార్, వీరబాబు, తిరుపతి, ఉపేందర్, డ్రైవర్ సాయికుమార్ పాల్గొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# యూరియా సరఫరాలో తెలంగాణ దేశానికే ఆదర్శం.

- యూరియా బుకింగ్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలి.
- బోనస్ పొందాలంటే ప్రభుత్వం గుర్తించిన ఏడు వరి రకాలనే సాగు చేయాలి.

జిల్లాలో యూరియా కొరతకు తావులేదు.

- యూరియా బుకింగ్ యాప్‌పై డీలర్లు, వ్యవసాయ అధికారులు, రైతులకు శిక్షణ కార్యక్రమం.
- ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.






**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 21:**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మొబైల్ ఫెర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించి యాప్ వినియోగంపై ఎరువుల డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ...రైతులు యూరియా కొనుగోలులో ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చొరవతో పెద్దపల్లి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్‌ను రబీ పంట కాలంలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించగా వారు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు. గత రబీ సీజన్‌లో జిల్లాలో 4 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను పొందాలంటే రైతులు బీపీటీ, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, తెలంగాణ సోనా, వరంగల్-44, 1638, 7715 అనే ఏడు సన్నా వరి రకాలనే సాగు చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సిద్ధంగా ఉంచామని, రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులు, డీలర్లను ఆదేశించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. జూన్ 30 నుంచి రైతు భరోసా ఖరీఫ్ నిధులు విడుదల కానున్నాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విశేష పురోగతి సాధించామని, గత రెండున్నర సంవత్సరాల్లో విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేసి రాష్ట్రస్థాయి గుర్తింపు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కొప్పుల వెంకటరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, అధికారులు మరియు ఎరువుల డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల సాకారం - ఇందిరమ్మ ఇల్లు నూతన భవన ప్రారంభం..

- డీసీసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న చేతుల మీదుగా గృహప్రవేశం.

**మణుగూరు.జూన్ 20 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండలం, బేతాళుపాడు గ్రామంలో డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి దేవి ప్రసన్న మాట్లాడుతూ.. "ప్రతి పేదోడి ఆత్మగౌరవం – ఇందిరమ్మ ఇల్లు" అనే నినాదానికి కొత్తగూడెంలో కొత్త అర్థం వచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన భవనాన్ని కొత్తగూడెం డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న లబ్ధిదారు కుటుంబంతో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారుడి ఇంటికి రిబ్బన్ కట్ చేసి, గృహప్రవేశం చేసి, కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో అడుగుపెట్టారు. కొత్త ఇంట్లో పాలు పొంగించి, దీపం వెలిగించి లబ్ధిదారుల ఆనందంలో తాను కూడా భాగమయ్యారు. "ఇందిరమ్మ ఇల్లు అంటే కేవలం ఇటుకలు, సిమెంట్ కాదు – ఒక తల్లి భద్రత, ఒక పిల్లాడి చదువు, ఒక కుటుంబం గౌరవం"అని దేవి ప్రసన్న అన్నారు. ఇందిరా గాంధీ కలల సౌధాలుగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించామని, రాహుల్ గాంధీ స్ఫూర్తితో పేదల కష్టాలు తీర్చడమే కాంగ్రెస్ ధర్మం అని స్పష్టం చేశారు. కిరాయి ఇంట్లో బతికిన వారికి ఈ రోజు సొంత గూడు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా లంచం లేకుండా, పూర్తి పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇస్తామని దేవి ప్రసన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ మాలోత్ మంగీలాల్, జిల్లా సెక్రటరీ రామకృష్ణ, బాలాజీ, లక్ష్మీనారాయణ,మహేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, లబ్ధిదారు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి: ఉల్లెంగుల సందీప్

**జనగామ, జూన్ 20(డిడి 9వార్త ) బ్యూరో**
రాష్ట్రంలో విద్యారంగం పలు సమస్యలతో సతమతమవుతోందని, ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని బీఆర్ఎస్వీ జనగామ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పట్టణ యువజన అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ ఆందోళన వ్యక్తం చేశారు. జనగామ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు అడ్మిషన్లు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, డీఈవో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ, విద్యా ప్రమాణాల మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు, ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావిస్తూ, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం పారదర్శక విధానాలు అమలు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని సందీప్ విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదంలో చిక్కుకున్న డ్రైవర్‌కు ప్రాణదాతగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

## సమయస్ఫూర్తితో దగ్గరుండి రెస్క్యూ చర్యలు పర్యవేక్షించిన పాయం

**మణుగూరు.జూన్ 20 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట పాలవాగు వద్ద జరిగిన ఇసుక లారీ ప్రమాదంలో క్యాబిన్‌లో ఇరుక్కుపోయి తీవ్ర అవస్థలు పడుతున్న డ్రైవర్‌ను రక్షించేందుకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమయస్ఫూర్తితో స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అటుగా ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే పాయం ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపి పరిస్థితిని పరిశీలించారు. లారీ క్యాబిన్‌లో డ్రైవర్ చిక్కుకుపోయి బయటకు రాలేని పరిస్థితిలో ఉండటాన్ని గుర్తించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెంటనే ఐటీసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రత్యేక రెస్క్యూ బృందాన్ని ఘటనాస్థలికి పంపించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచనల మేరకు ఐటీసీ రెస్క్యూ బృందం అత్యవసర పరికరాలతో వేగంగా ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసేందుకు చర్యలు చేపట్టడంతో పాటు బాధితుడికి తక్షణ వైద్య సహాయం అందేలా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మానవతా దృక్పథాన్ని, సమయస్ఫూర్తిని అభినందించారు. ప్రమాద సమయంలో వెంటనే స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే సేవా తత్వాన్ని కొనియాడారు. ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవని, అత్యవసర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్పందించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదువులలో ములుగు జిల్లాకు ప్రాధాన్యత కల్పించాలి

- తెలంగాణ జేపసీకో కన్వినర్ పురుషోత్తం నర్సింహములు డిమాండ్



**తాడ్వాయి మండలం జూన్ 20( డిడి 9వార్త)**
రాష్ట్ర ప్రభుత్వంలో ఉండే నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులలో ములుగు జిల్లా కు ప్రాధాన్యత కల్పించాలి అని తెలంగాణ జేఏసీకో కన్వినర్ పురుషోత్తం నర్సింహములు డిమాండ్ చేశారు గతంలో టీడీపీ తెరాస ప్రభుత్వంలు ఉన్నప్పుడు ములుగు నియోజకవర్గం నుండి ఇద్దరు రాష్ట్ర చైర్మన్ లు ఉండే వాళ్ళు అని మరి ఇప్పుడు ములుగు జిల్లా అంటే ఎందుకు చిన్నచూపు చూస్తున్నారో చెప్పాలి అని డిమాండ్ చేశారు రాష్ట్రము స్థాయిలో ఇచ్చే నామినేట్ పదవులు అయిన చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ములుగు జిల్లాకు రాకుండా కొంతమంది కుట్రలు చేస్తున్నారు అని తెల్ల బట్టలు వేసుకుంటే ఓర్వడం లేదని ప్రజలు అందరికి అర్థం అయింది అని ఓట్ల రూపంలో గట్టిగ బుద్ధి చెప్తారు అని అసలు ములుగు జిల్లా ఇందులో ముఖ్యంగా తాడ్వాయి మండలం వారికీ రాష్ట్ర కార్పొరేషన్ పదవులు ఇవ్వాలి అని కోరారు.

# కలకోట ప్రభుత్వ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విభాగం ప్రారంభం

- చిన్నారులకు ఉచితంగా విద్యా సామగ్రి ఏకరూప దుస్తుల పంపిణీ
- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యం: డీఈఓ సదానందం







**బోనకల్,జూన్ 20,(డీడీ9 వార్త):**
బోనకల్ మండలం కలకోట ఎంపీపీఎస్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ-ప్రైమరీ విభాగాన్ని జిల్లా విద్యాశాఖాధికారి జి.సదానందం,ఏఎంఓ (ఏఎంఓ)పి. ప్రభాకరరావు,స్థానిక సర్పంచ్ పైడిపల్లి అనిత,బోనకల్ ఎంఈఓ డి.పుల్లయ్య కలకోట కాంప్లెక్స్ హెచ్ఎం డి. సునీల్ కుమార్ కలిసి శనివారం సందర్శించారు..
ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా చేరిన చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన ప్రీ-ప్రైమరీ కిట్లను అధికారులు,ప్రజాప్రతినిధులు తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ ప్రత్యేక కిట్లలో విద్యార్థులకు అవసరమైన ఆకర్షణీయమైన యూనిఫామ్స్ నాణ్యమైన షూ మరియు సాక్స్,రైటింగ్ ప్యాడ్,పలక,కలర్ క్రేయాన్స్,డ్రాయింగ్ బుక్స్.. తదితర ఆట,పాటలతో కూడిన విద్యా సామగ్రి కిట్లను అందజేశారు. గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి:డీఈఓ
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖాధికారి జి. సదానందం మాట్లాడుతూ తెలంగాణ విద్యాశాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విద్యా విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని పేర్కొన్నారు. ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా,ఉచితంగా నాణ్యమైన పునాది విద్యను అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశవ న్నారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని, గ్రామస్తులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు నైపుణ్యమున్న ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తుచేశారు. హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు :ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రీ-ప్రైమరీ విద్యను ప్రారంభించడం, చేరిన మొదటి రోజే పిల్లలకు పుస్తకాలు,యూనిఫాం,షూస్ వంటి ఆధునిక కిట్లను ఉచితంగా అందించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి,విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇక బస్సు షెడ్యూళ్లను నిర్ణయించేది ప్రయాణికుల రాకపోకలే - 'స్మార్ట్ షెడ్యూలింగ్'కు ఆర్టీసీ శ్రీకారం

**హైదరాబాద్**రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టీసీ పలు కీలక సంస్కరణల దిశగా అడుగులు వేస్తోంది. ఇకపై బస్సుల రాకపోకల్లో గణనీయ మార్పు చేర్పులు జరగబోతున్నాయి. ప్రయాణికుల రాకపోకలే ఇకపై బస్సు షెడ్యూళ్లను నిర్ణయించనున్నాయి. సంప్రదాయ నిర్వాహణ విధానాలు, పాత ట్రాఫిక్? అంచనాలకు చెక్? పెడుతూ తెలంగాణ ఆర్టీసీ స్మార్ట్? షెడ్యూలింగ్ పేరుతో భారీ సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం అమలు తర్వాత ప్రయాణ ధోరణులు మారాయి. వైద్యం కోసం హైదరాబాద్ నగరానికి, జిల్లా కేంద్రాలకు ఆధ్యాత్మికత కోసం యాదగిరిగుట్ట, వేములవాడ తదితర ఆలయాలకు ప్రయాణాలు భారీగా పెరిగాయి. నగరాలు, పట్టణాల విస్తరణ, పారిశ్రామిక అభివృద్ధి, విద్యా కేంద్రాల పెరుగుదల తదితర అంశాలూ ప్రయాణాల్లో గణనీయమైన మార్పులు తెచ్చాయి. ఈ విషయాన్ని గుర్తించిన సంస్థ ప్రతి రూట్‌పై శాస్త్రీయ ట్రాఫిక్ అధ్యయనాలను నిర్వహించి అవసరాలకు అనుగుణంగా బస్సు షెడ్యూళ్లను పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా అన్ని జోన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు(ఈడీలు), రీజియన్ల ఆర్ఎంలకు కీలక సర్క్యులర్?ను జారీ చేసింది. డిమాండ్ ఆధారంగా షెడ్యూళ్ల



పునర్?వ్యవస్థీకరణ : ప్రయాణికుల రాకపోకలకు సంబంధించి ప్రతి రూట్‌పై శాస్త్రీయ ట్రాఫిక్ అధ్యయనం చేపట్టనున్నారు. ఆయా రూట్లలో ప్రయాణికుల డిమాండ్ ఆధారంగా బస్సు షెడ్యూళ్ల పునర్వ్యవస్థీకరిస్తారు. కొన్ని రూట్లలో బస్సులు కిక్కిరిసి ప్రయాణిస్తుంటే మరి కొన్నిచోట్ల రద్దీ తక్కువగా ఉంటున్నట్లు ఆర్టీసీ సంస్థ గుర్తించింది. ఉదయం, సాయంత్రం రద్దీగా ఉన్న మార్గాల్లో మధ్యాహ్నం ఖాళీగా వెళుతున్నాయి. ఈ నేపథ్యంలో 'రైట్ బస్ రైట్ రూట్ రైట్ టైమ్' అనే లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపట్టాలని టీజీఎస్? ఆర్టీసీ నిర్ణయించింది. ఇకపై ప్రతి రూట్‌లో ట్రాఫిక్ ప్రారంభ సమయం, ముగింపు సమయం, రద్దీ గంటలు, ఖాళీ సమయాలు, రూట్ల వారీగా ప్రయాణికుల రాకపోకలు, ఎక్కే, దిగే ప్రాంతాల ట్రాఫిక్ సాంద్రత తదితర అంశాలపై డిపో మేనేజర్లు శాస్త్రీయ అధ్యయనాన్ని నిర్వహించనున్నారు. నగరాల మధ్య మరిన్ని బస్సులు : సిబ్బంది కొరత కారణంగా పలు రూట్లలో సిబ్బంది ఓవర్‌టైం (ఓటీ) పనిచేస్తున్నారు. హైదరాబాద్, కరీంనగర్ జోన్లలో 2,126 ఓటీ షెడ్యూళ్లు ఉండగా అందులో 1,354 షెడ్యూళ్లు 2 గంటలకు మించి ఓటీతో నడుస్తున్నాయి. నిర్వహణ వ్యయాలు పెరగడం, డ్రైవర్, కండక్టర్లు అలసిపోవడం, అప్రమత్తత తగ్గడం, భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆర్టీసీ సంస్థ భావిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు గంటలకు మించిన ఓవర్? టైం షెడ్యూళ్లను ప్రత్యేకంగా సమీక్షించి తగ్గించాలని నిర్ణయించింది. హైదరాబాద్‌వరంగల్, అమలుచేసి నివేదికలు పంపాలని ఆర్టీసీ యాజమాన్యం సంబంధిత అధికారులకు సూచించింది.

# ఉప్లూరులో ఎరువుల ఆన్‌లైన్ బుకింగ్ పై అవగాహన

**నిజామాబాద్ జిల్లా జూన్20(డీడీ9 వార్త):**
రైతులకు ఎరువుల కష్టాలు లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫెర్టిలైజర్ యాప్' వినియోగంపై కమ్మర్ పల్లి మండలం ఉప్లూరు గ్రామ రైతు వేదికలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రమ్యశ్రీ మాట్లాడుతూ... రైతులు ఇకపై యూరియా కోసం ఎక్కడెక్కడో తిరగాల్సిన అవసరం లేదని యాప్ ద్వారానే సులభంగా ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ విధానంతో ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, ప్రతి రైతుకు సకాలంలో ఎరువులు అందుతాయని వివరించారు. అనంతరం ఏఈఓ రమేష్ యాప్‌ను ఏ విధంగా వినియోగించుకోవాలో రైతులకు ప్రాథమిక అంశాలను నేర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వీడియో కాల్‌తో లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారం



**బోధన్, ??నిజామాబాద్ జిల్లా జూన్20(డీడీ9 వార్త):**
బాధితులకు వేగవంతమైన, సులభమైన న్యాయాన్ని జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం అందించే లక్ష్యంతో బోధన్ న్యాయస్థానం వినూత్నంగా స్పందించింది. శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తి సాయిశివ కోర్టుకు హాజరు కాలేని స్థితిలో ఉన్న ఓ బాధితురాలి కేసును వీడియో కాల్ ద్వారా పరిష్కరించారు. కక్షిదారుల ఇబ్బందులను గుర్తించిన న్యాయమూర్తి, వీడియో కాల్‌లోనే ఆమెతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఇరుపక్షాలతో చర్చించి రాజీ మార్గంలో కేసును పరిష్కరించారు. సామాన్యులకు న్యాయం అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో, బాధితుల పక్షాన న్యాయవ్యవస్థ ఎంతటి చొరవ చూపుతుందోనని ఈ ఘటన నిదర్శనంగా నిలిచింది.

# కమ్మర్‌పల్లి పసుపు పరిశోధన స్థానంలో నారు పంపిణీ

**నిజామాబాద్ జిల్లా జూన్20(డీడీ9 వార్త):**

కమ్మర్‌పల్లి మండలంలోని పసుపు పరిశోధన స్థానంలో పసుపు, అల్లం నారును పంపిణీ చేయనున్నట్లు పరిశోధన స్థానం శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ జి.విద్య తెలిపారు. ఈ నెల 22న ఉదయం 9:30 గంటల నుంచి నారును అందజేస్తామని చెప్పారు. ఆసక్తి గల రైతులు ఆధార్‌కార్డు జిరాక్సు, ఫోన్ నంబర్‌తో రావాలని సూచించారు. ఒక్కో రైతుకు గరిష్ఠంగా 1000 పసుపు మొక్కలు ఇస్తామని, ప్రతి మొక్కకు రూ.2 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా అల్లం మొక్కలను కూడా రూ.2 చొప్పున విక్రయిస్తామని తెలిపారు. రవాణా సౌకర్యం లేనందున రైతులు తమ సొంత వాహనాల్లో నారును తీసుకెళ్లాలని కోరారు.

# గ్రామ భద్రతలో సీసీ కెమెరాలు కీలకం : ఎస్ఐ సతీష్

**నిజామాబాద్ జిల్లా జూన్20(డీడీ9 వార్త):**

మన ఊరు -- మన భద్రత, మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్లూరు గ్రామంలో శనివారం సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మర్‌పల్లి ఎస్ఐ సి.హెచ్.సతీష్ మాట్లాడుతూ... నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు నిఘా నేత్రాలుగా పనిచేస్తాయని, అనుమానితుల కదలికలను గుర్తించడంలో ఇవి పోలీసులకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, వ్యాపార సంస్థలు, ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని భద్రతను పటిష్ఠం చేసుకోవాలని ఆయన సూచించారు. 24 గంటల పర్యవేక్షణతో నేర రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి అర్చన

**భద్రాచలం , జూన్ 20 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి శనివారం సందర్భంగా స్వర్ణ తులసి అర్చన నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# పిల్లల భవిష్యత్ నిర్మాణంలో పేరెంట్స్ పాత్ర కీలకం: డాక్టర్ మేధా చిరంజీవి

**జనగామ,జూన్ 20(డిడి 9వార్త ) బ్యూరో**

పిల్లల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని ప్రముఖ సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ డాక్టర్ మేధా చిరంజీవి పేర్కొన్నారు. స్థానిక సెయింట్ పీటర్స్ ఫౌండేషన్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన “విజయవంతమైన పేరెంటింగ్” అవగాహన కార్యక్రమంలో మాట్లా డారు.పిల్లలతో సమర్థ వంతమైన సంభాషణ, భావో ద్వేగ మేధస్సు, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, మొబైల్ ఫోన్ వ్యసనాన్ని అధిగమించే మార్గాలపై తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. పిల్లలలో మంచి విలువలు, క్రమశిక్షణ పెంపొందించేందుకు తల్లిదండ్రులు ఆదర్శంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ పిన్నిటి ఉపేందర్ రెడ్డి , ప్రిన్సిపాల్ అపరంజిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని తల్లిదండ్రులు ఆసక్తిగా ఆలకించి అభినందించారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు: సర్పంచ్ పూనెం కృష్ణ

**- భద్రాచలం బాలికల పాఠశాలలో పుస్తకాల పంపిణీ..**
**యోగాలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు**



**?భద్రాచలం, జూన్ 20 డిడి9 వార్త**
విద్యార్థులు చదువును ఆయుధంగా మలుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం భద్రాచలంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. “నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు. జీవితంలో గొప్ప స్థానానికి చేరుకోవాలంటే చదువుకు మించిన మార్గం మరొకటి లేదు. సమయాన్ని వృథా చేయకుండా, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ ఉపాధ్యాయుల సూచనలను పాటించాలి” అని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా విద్యార్థులు ప్రయాణించాలని, మంచి విద్యతో పాటు ఉత్తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని ఆయన ఉద్బోధించారు.?పుస్తకాల పంపిణీ.. యోగా ప్రదర్శనఅనంతరం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులను విద్యార్థులకు అందజేశారు. వీటిని సద్వినియోగం చేసుకుని నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా అద్భుతమైన ఫలితాలను సాధించాలని కోరారు. అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ, వార్డు సభ్యురాలు బొంతు రమణ పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేస్తూ, శారీరక, మానసిక దృఢత్వానికి యోగా ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి నిత్య జీవితంలో దీనిని భాగం చేసుకోవాలని సూచించారు.?పాఠశాల అభివృద్ధికి ప్రజాప్రతి నిధులు హామీ ఇవ్వడం, విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేలా సందేశా లు ఇవ్వడం పట్ల పాఠశాల ఇన్-ఛార్జి ప్రధానోపాధ్యాయులు జి.జాన్సన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే.. ప్రైవేట్ స్కూళ్లపై వేటు తప్పదు

**- అనుమతి లేకుండా ఫీజుల పెంపు, పుస్తకాల అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు -- ఎంఈఓ టి. రమ హెచ్చరిక**
**-- విద్యాహక్కు చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలి**




**భద్రాచలం, జూన్ 20 డిడి9 వార్త**
?ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని భద్రాచలం మండల విద్యాధికారి (ఎంఈఓ) టి. రమ శనివారం నాడు డిడి9 వార్త తో మాట్లాడుతూ స్పష్టం చేశారు. విద్యాహక్కు చట్టాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని, పాఠశాలల గుర్తింపు అనుమతుల్లో పేర్కొన్న నిబంధనలను యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలని ఆమె ఆదేశించారు.- ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దుఫీజుల పెంపుదల విషయంలో యాజమాన్యాలు ఏకపక్షంగా వ్యవహరించకూడదని ఎంఈఓ తేల్చి చెప్పారు. జిల్లా ఉన్నతాధికారుల నుంచి ముందస్తు అనుమతి పొందితేనే ఫీజుల పెంపు చేపట్టాలని, లేనిపక్షంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.- ?నిబంధనలు అతిక్రమిస్తే సీజ్..పాఠశాలల ప్రాంగణాల్లో పుస్తకాలు, నోటు పుస్తకాలను విక్రయించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఇది పూర్తిగా నిషేధమని, ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే సదరు విక్రయ కేంద్రాలను తక్షణమే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ సెలవు దినాల్లో పాఠశాలలను నిర్వహించరాదని, గుర్తింపు లేని పాఠశాలలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు.- విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యంపాఠశాల బస్సుల నిర్వహణలో యాజమాన్యాలు నిర్లక్ష్యం వహించకూడదని ఎంఈఓ సూచించారు. ప్రతి బస్సుకు ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉండాలని, సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన డ్రైవర్లు మాత్రమే వాహనాలను నడపాలని ఆమె స్పష్టం చేశారు.

# నకిలీ విత్తనాలతో రైతులకు అన్యాయం సహించేది లేదు



**బాండు మొక్కజొన్న పేరుతో రైతులను మోసం చేసిన కంపెనీలు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**-- భద్రాచలంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్, అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్?**

**?భద్రాచలం, జూన్ 20 డిడి9 వార్త** ఏజెన్సీ ప్రాంతంలోని అమాయక రైతులను నకిలీ విత్తనాలతో ముంచుతున్న కంపెనీలు, వ్యాపారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కె.రంగారెడ్డి డిమాండ్ చేశారు. భద్రాచలంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.-- ?నిలువునా ముంచిన ‘బాండు’ మొక్కజొన్నచర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ‘బాండు’ మొక్కజొన్న పేరుతో నకిలీ విత్తనాలను ఆదివాసి రైతులకు అంటగట్టి కంపెనీలు మోసాలకు పాల్పడుతున్నాయని ఆయన ఆరోపించారు. చర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన 21 మంది రైతులు ఈ వ్యాపారుల మాయమాటలు నమ్మి నష్టపోయారని తెలిపారు. ఎకరానికి 3 నుంచి 4 టన్నుల దిగుబడి వస్తుందని వ్యాపారులు నమ్మబలకగా, పంట చేతికి వచ్చేసరికి కనీసం టన్ను కూడా దిగుబడి రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.--?అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహంఏజెన్సీ ప్రాంతంలో కఠిన చట్టాలు ఉన్నప్పటికీ, విత్తన వ్యాపారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని రంగారెడ్డి మండిపడ్డారు. బాధితులు తాసిల్దార్, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా వ్యవసాయశాఖ అధికారులు అప్రమత్తమై, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న ఫెర్టిలైజర్ షాపుల అనుమతులను రద్దు చేయాలని కోరారు.-- రైతులను మోసం చేసిన కంపెనీల పై చర్యలు తీసుకోకుంటే ?ఉద్యమిస్తాం..నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, ఏజెన్సీ ప్రాంతంలో బహుళజాతి కంపెనీల విత్తన విక్రయాలను నిషేధించాలని ఆయన డిమాండ్ చేశారు. బినామీ పేర్లతో దొంగచాటుగా నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, సమస్య పరిష్కారం కాకపోతే రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకురాలు కె.కల్పన, డివిజన్ నాయకులు దాసరి సాయన్న, మునిగేలా శివ ప్రశాంత్, రమక్క , శాంతక్క పాల్గొన్నారు.

# బోధన్‌లో విజయవంతంగా జాతీయ లోక్ అదాలత్

**- బోధన్‌లో 514 కేసుల పరిష్కారం**
**బోధన్, ??నిజామాబాద్ జిల్లా జూన్20(డీడీ9 వార్త):**
న్యాయస్థానాల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండే వివాదాలకు జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం లభించింది. బోధన్ పట్టణంలోని న్యాయస్థాన సముదాయంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు, న్యాయవాదుల సమన్వయంతో కక్షిదారులు పరస్పర అంగీకారంతో 514 కేసులను పరిష్కరించుకున్నారు. రాజీ మార్గమే రాజమార్గమని నిరూపిస్తూ, ఈ సెటిల్మెంట్ల ద్వారా సుమారు కోటి ఏడు లక్షల యాభై తొమ్మిది వేల రెండు వందల యాభై ఎనిమిది రూపాయల ఆర్థిక లావాదేవీలు పూర్తయ్యాయి. ?ఐదవ అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ వరూధిని పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవ్యవస్థలో పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించే దిశగా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీని కోసం కోర్టు ఆవరణలో నాలుగు వేర్వేరు బెంచీలను ఏర్పాటు చేశారు. మొదటి బెంచ్‌లో న్యాయమూర్తి వరూధిని, న్యాయవాది మధుసింగ్, రెండవ బెంచ్‌లో సీనియర్ సివిల్ జడ్జి కాంచన రెడ్డి, మారుతి రావు ఖన్నా, మూడవ బెంచ్‌లో న్యాయమూర్తి పూజిత, న్యాయవాది అజయ్ కుమార్, నాలుగవ బెంచ్‌లో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి శివ, న్యాయవాది కళ్యాణిలు బాధ్యతలు నిర్వహించి, కక్షిదారులకు సలహాలిస్తూ కేసుల పరిష్కారానికి మార్గనిర్దేశం చేశారు. సుదీర్ఘ కాలంగా సాగుతున్న వివాదాలు ఒకే రోజులో సద్దుమణగడంతో కక్షిదారులు హర్షం వ్యక్తం చేశారు.